


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...

గ్రేటర్ హైదరాబాద్

బుధవారం 26 నవంబర్ 2025 పేజీలు 11


## నేడే నవీన్ యాదవ్ ఎమ్మెల్యేగా

# ప్రమాణ స్వీకారం



**జూబ్లీహిల్స్, మేజర్‌న్యూస్:** జూబ్లీహి ల్స్ నియోజకవర్గం శాసనసభ్యులు వల్లాల నవీన్ యాదవ్ నేడు ఉదయం 10 గంటలకు శాసనసభ సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ తన ఛాం బర్‌లో వల్లాల నవీన్ యాదవ్‌కి ఎమ్మెల్యేగా ప్రమాణం చేయనున్నారు. ఉప ఎన్నికల్లో విజయం సాధించిన అనంతరం అధికారికంగా శాసనసభ సభ్యుడిగా బాధ్యతలు స్వీకరించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి.

# ‘గ్రేటర్’ పరిధి పెంపు

## జీహెచ్‌ఎంసీలో 27 మున్సిపాలిటీల విలీనానికి కౌన్సిల్ ఆమోదం

- మెరుగైన పౌర సేవలు, ఏకీకృత అభివృద్ధి లక్ష్యంగా సర్కార్ నిర్ణయం
- టేబుల్ ఐటమ్‌గా చర్చించి ఆమోదించిన జీహెచ్‌ఎంసీ సర్వసభ్య సమావేశం
- ఓఆర్‌ఆర్ లోపల, ఆనుకుని ఉన్న మున్సిపాలిటీలన్నీ ఇక గ్రేటర్‌లోనే..

హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి) : హైదరాబాద్ మహానగరం భౌగోళికంగా మరింత విస్తరించనుంది. ఔటర్ రింగ్ రోడ్ (%వా==%) లోపల, దానిని ఆనుకుని ఉన్న 27 మున్సిపాలిటీలను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్లో విలీనం చేసేందుకు జీహెచ్‌ఎంసీ కౌన్సిల్ పచ్చజెండా ఊపింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రీయాంబుల్‌కు మంగళవారం జరిగిన జీహెచ్‌ఎంసీ సర్వసభ్య సమావేశం ఆమోదం తెలిపింది. నగర శివారు ప్రాంతాల్లో వేగంగా పెరుగుతున్న పట్టణీకరణ ఒత్తిడి, అభివృద్ధిలో ఉన్న వ్యత్యాసాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. నగరమంతటా ఏకరీతిగల ప్రణాళిక ప్రజలకు మెరుగైన పౌరసేవలు అందించడం, సమన్వయిత మెట్రోపాలిటన్ అభివృద్ధి సాధించడమే ఈ విలీన ప్రధాన ఉద్దేశమని ప్రభుత్వం స్పష్టం చేసింది.ప్రక్రియ సాగిందిలా.. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన మెమో నం. 5924/%పీూ%(1)/2024 (తేదీ 21%-11-%2025) ప్రకారం.. జీహెచ్‌ఎంసీ చట్టం%-%1955 నిబంధనలకు అనుగుణంగా కార్పొరేషన్ అభిప్రాయం కోరుతూ ప్రభుత్వం ఈ ప్రతిపాదన పంపింది. దీనిని ‘టేబుల్ ఐటమ్-2’గా కౌన్సిల్ సమావేశంలో ప్రవేశపెట్టగా, సభ్యులు ఆమోదం తెలిపారు.విలీనం కానున్న 27 మున్సిపాలిటీల జాబితా: మణికొండ, నార్సింగి, బండ్లగూడ జాగీర్,

మిగతా 2లో



## డిజిటల్ డేటా దుర్వినియోగం పెనుముప్పు

### నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనార్




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః డిజిటల్ యుగంలో డేటా దుర్వినియోగం ఆనేది పెనుముప్పుగా మారిందని, సమాచాన్ని తమ ఆయుధంలాగా మార్చుకుని సైబర్ నేరగాళ్లు వివిధ రకాల మోసాలకు,నేరాలకు పాల్పడుతున్నారని, వీరిపట్ల నగరవాసులు అప్రమత్తంగా ఉండాలని నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ ప్రత్యేకంగా జారీచేసిన ఓ ప్రకటనలో తెలిపారు. ఇంటర్‌నెట్‌లో ఒక్క రూపాయి ఖర్చు లేకుండానే ఉచితంగా కంటెంట్ వస్తోందని,ఏలాంటి లింకునైనా ఓపెన్ చేసి,ఏం చ క్కా, ఏంజాయ్ చేస్తారని, అంటే వీరివల్ల భవిష్యత్‌లో ఏదురయ్యే పరిణామాలను మీరు తప్పక అనుభవించవల్సి వస్తోందన్నారు. వ్యక్తిగత డేటా, డబ్బు కంటే విలువైనది, ఒక్కసారి అది దుర్వినియోగానికి గురైతే,తిరిగి తెచ్చుకోవడం ఆసాధ్యమని, చేతులు కాలక ఆకులు పట్టుకుంటే ఏలాంటి లాభం ఉండదన్నారు. డేటా విషయంలో తప్పు జరిగిన తర్వాత దాన్ని సరిచేసుకోవడం ఎంతో కష్టంతో కూడుకున్నదని,నగర ప్రజలు తమ డేటాను చాలా భద్రంగా,జాగ్రత్తగా ఉంచుకోవాలని,ఏమాత్రం డేటాపట్ల నిర్లక్ష్యం వహిస్తే, మీ డేటా దుర్వినియోగానికి గురిఅవుతుందని నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ తెలిపారు.

# ప్రబలుతున్న వ్యాధులు

- వాతావరణ మార్పులతో రోగాలు
- రెండు రోజులు ఉక్కపోత ఆ వెంటనే చలులు
- కాలనీలపై దోమలదాడులు
- ఫాగింగ్ మరిచిన జీహెచ్ ఎంసీ అధికారులు



హయత్ నగర్, మేజర్ న్యూస్ః ఇటీవల వరుస వానల తర్వాత వాతావరణంలో రోజుకో విధంగా మార్పులు వస్తున్నాయి. ఐదారు రోజులు ఎముకలు కొరిరే చలి ప్రజలను ఇండ్ల నుంచి బయటకు రానీయకుండా చేసింది. ఆవెంటనే రెండు రోజులు ఉక్కపోతతో ప్రజలు ఇంట్లో ఫ్లాన్లు, కూలర్లకు పని చెప్పగా, ఇప్పుడు మళ్లీ చలి షురూ అ య్యింది. దీంతో పాటు కాలనీల్లో జీహెచ్‌ఎంసీ అధికారులు ఫాగింగ్ చేయకపోవడంతో దోమలు ప్రభలుతున్నాయి. దోమలదాడులతో ప్రజలు పలు వ్యాధులకు గురవుతున్నారు. **పెరుగుతున్న రోగులు..** హయత్ నగర్, మన్సూరాబాద్, నాగోల్ డివిజన్ల పరిధిలోని

మిగతా 2లో

## మల్కాజిగిరిలో ట్రాఫిక్ పీఎస్‌లను

# సందర్శించిన డీసీపీ డి.శ్రీనివాస్

- ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా చర్యలు తీసుకోవాలి
- ట్రాఫిక్ డీసీపీ డి.శ్రీనివాస్




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ప్రధాన రహదారులలో ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ డీసీపీ డి.శ్రీనివాస్ సూచించారు. మంగళ వారం ఆయన మల్కాజిగిరి ట్రాఫిక్ పీఎస్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన, మల్కాజిగిరి ట్రాఫిక్ పీఎస్ ఏరియా జంక్షన్‌లు జెడ్ ఆర్ టీసీ, ఆనంద్‌బాగ్,

మిగతా 2లో

సూర్య
www.suryaa.com
బుధవారం
26 నవంబర్ 2025

# మల్కాజిగిరిలో ట్రాఫిక్ పీఎస్‌లను సందర్శించిన డీసీపీ డి.శ్రీనివాస్




**మొదటి పేజి తరువాయి** :సఫిల్ గూడ, మౌలాలి ఏరియాలలో పర్యటించి ట్రాఫిక్ సమస్యలను స్వయంగా పరిశీలించా రు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, ప్రజల భద్రత కోసం పలు సూచనలు చేశారు. ట్రాఫిక్ సమ స్యలకు సంబంధించి, అధికారులకు, సిబ్బంది కి ఆదేశాలు జారీ చేశారు. అనంతరం డీసీపీ డి.శ్రీనివాస్ మాట్లాడుతూ, ట్రాఫిక్ రద్దీ అధి కంగా ఉండే సమయాల్లో ముఖ్యంగా ఉద యం, సాయంత్రం ప్రధాన రోడ్లు, జంక్షన్లలో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా వాహనదారులు కూడా తప్పని సరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, వాటిని అతిక్ర మిస్తే చర్యలు తీసుకోవాలన్నారు. కారులో సీటు బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. ద్విచ క్ర వాహన దారులు హెల్మెట్ తప్పని సరిగా ధరించి, క్షేమంగా మీ గమ్యం చేరుకోవాలని అన్నారు.

## టీఎన్‌జీవోస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా ఆధ్వర్యంలో ఘనంగా గర్భాశయ క్యాన్సర్ అవగాహన సదస్సు

అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః టి.ఎన్.జి.వోస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా ఆధ్వర్యంలో అధ్యక్షులు విక్రమ్‌కుమార్,కార్యదర్శి కురాడి శ్రీనివాస్‌ల నాయకత్వంలో మంగళవారం జిల్లాలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులకోసం రెడ్‌హిల్స్‌లోని ఎం.ఎన్.జె. ఆసుపత్రి సహకారంతో గర్భాశయ క్యాన్సర్ అవగాహన ,స్క్రీనింగ్ శిబిరంను ఘనంగా నిర్వహించారు. ఈ అవగాహన సదస్సులో ఎం.ఎన్.జె. ఆసుపత్రినుండి డా. సూర్యశ్రీ,డా. సౌజన్య, డా. స్వాతి,డా. సంకల్పలు ప్రత్యేకంగా ఉద్యోగులకు క్యాన్సర్ ప్రారంభ లక్షణాలను గుర్తించడంపై క్లుప్తంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఎస్.ఎం.ముజీబ్‌హుస్సేనీలు మాట్లాడుతూ మహిళా ఉద్యోగుల్లో క్యాన్సర్ కేసులు ఆందోళనకరమైన స్థాయిలో పెరుగుతున్నాయని,ఈ విషయంలో ఉద్యోగులందరు అప్రమత్తంగా ఉండాలని వారు సూచించారు. ఉద్యోగుల సంక్షేమానికి టిఎన్‌జివోస్ యూనియన్ కట్టుబడి ఉందని,భవిష్యత్తులోకూడా ఇలాంటి అవగాహన శిబిరాల నిర్వహణకు సహాయపడుతుందన్నారు. ప్రతి మహిళా ఉద్యోగి క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని,తద్వారా తీవ్రమైన ఆరోగ్య సమస్యలను ముం దుగానే నివారించవచ్చని,జిల్లా యూనియన్ ఈ అవగాహన శిబిరాన్ని నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. మహిలా ఉద్యోగులు కుటుంబ




బాధ్యతలను ,కార్యాలయ పనిని సమర్ధవంతంగా నిర్వహిస్తున్నందున వారి ఆరోగ్యంపట్లకూడా ఎంతో ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడంద్వారా మహిళల్లో అనేక వ్యాధులను నివారించవచ్చని,ప్రభుత్వ ఉద్యోగులు ఆరోగ్యంగా ఉంటేనే ప్రజలకు సమర్థవంతంగా సేవ చేయడానికి వీలుకలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూనియన్ నేతలు కె.ఆర్.రాజ్‌కుమార్,గీతా,ఖాలేద్ అహ్మద్,శంకర్, వైదిక్,శ్రీధర్,ముఖీం ఖురేషి, సిటీ అధ్యక్షులు శ్రీకాంత్,హరికృష్ణ, శైలజ,గీతా, నాగిరెడ్డి, తూంకుంట రాజు,నరేందర్,శ్రీదేవి, సాహితి,కాంత కుమారి,చంద్రశేఖర్,ఏపిఆర్ఓ మహ్మద్ వహీద్ తదితరులు పాల్గొన్నారు.

# సంకల్ప్ దివాస్‌కి సిద్ధమయ్యే సుచిరిండియా ఫౌండేషన్




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : సమాజ సేవను అభివృద్ధి మార్గంగా తీసుకొని పనిచేస్తున్న సుచిరిండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నవంబర్ 28న 'సంకల్ప్ దివాస్' కార్యక్రమం అంగరంగ వైభవంగా జరగనుంది. ప్రముఖ మానవతావాది, వ్యాపారవేత్త లయన్ డాక్టర్ వై. కిరణ్ ప్రతీ ఏటా నిర్వహించే ఈ కార్యక్రమం ఈసారి కూడా అదే ఉత్సాహంతో ఏర్పాటైంది.సమాజంలో సేవా కార్యక్రమాలకు కట్టుబడి ఉన్న సుచిరిండియా ఫౌండేషన్ ఆపదలో ఉన్నవారికి అండగా నిలిచి, అనాథలు, బాల కార్మికులు, పేద విద్యార్థులకు విద్యా, జీవనావసరాలకు తగిన సహాయం అందిస్తూ ముందుకు సాగుతోంది. ఈ సందర్భంలో సమాజానికి విశేష సేవలందిస్తున్న ప్రముఖులను గుర్తించి, 'సంకల్ప్ కిరణ్ పురస్కారం' అందించడం ప్రత్యేకత. గత రెండు దశాబ్దాలుగా అన్నాహజారే, కిరణ్ బేడీ, సందీప్ పాండే, సుందర్‌లాల్ బహుగుణ, మేరీ కోమ్ వంటి పలువురు మహనీయులను ఈ వేదిక సత్కరించింది. ఈ ఏడాది "ఫారెస్ట్ మ్యాన్ ఆఫ్ ఇండియా"గా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన పద్మశ్రీ జాదవ్ పయెంగ్ ఈ పురస్కారానికి ఎంపికయ్యారు.నవంబర్ 28వ తేదీ సాయంత్రం 5 గంటలకు శిల్పారామం సమీపంలోని మౌంటైన్ హైట్స్, హైటెక్ సిటీలో జరగనున్న ఈ వేడుకకు మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు ముఖ్య అతిథిగా హాజరై, పురస్కార గ్రహీతలను అభినందించనున్నారు. సమాజానికి సేవే పరమోన్నతి అని విశ్వసించే లయన్ డాక్టర్ వై. కిరణ్ సృష్టించిన 'సంకల్ప్ దివాస్' కొద్దికాల సహాయంతో పాటు, భవిష్యత్‌కు మార్గం చూపే దీర్ఘకాల సేవా కార్యక్రమాలతో గుర్తింపు పొందింది. ఆకలితో ఉన్నవారికి నిత్యావసరాలు అందించడం నుంచి విద్య కోసం అవసరమైన సాయాలు అందించడం వరకు ఈ కార్యక్రమం నిరంతర సేవా యజ్ఞంగా కొనసాగుతోంది. సమాజంలో మంచి మార్పుకు ప్రేరణగా నిలుస్తున్న ఈ కార్యక్రమం మరోసారి సేవాతత్త్వాన్ని వెలుగులోనికి తీసుకురానుంది.

## భారతీయులందరినీ ఏకం చేసిన ఒక విప్లవ గీతం వందేమాతరం : కొల్లి మాధవి

నిజాంపేట్ మేజర్ న్యూస్ : వందేమాతరం అనేది కేవలం ఒక గీతం కాదని, బ్రిటిష్ సామ్రాజ్యం వెన్నులో వణుకు పుట్టించి, స్వాతంత్ర్య పోరాటంలో భారతీయులందరినీ ఏకం చేసిన ఒక విప్లవ అస్త్రమని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొల్లి మాధవి అన్నారు. మంగళవారం వందేమాతరం గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భారతీయ జనతా పార్టీ బాచుపల్లి శాఖ ఆధ్వర్యంలో బాచుపల్లి రాజీవ్ గాంధీ నగర్ ప్రభుత్వ పాఠశాలలో వందేమాతరం 150వ వార్షికోత్సవ కార్యక్రమం బాచుపల్లి బిజెపి అధ్యక్షులు ప్రసాద్ రాజు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ వందేమాతరం 150 ఏళ్ల వేడుకకు ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొల్లి మాధవి విచ్చేసి



వందేమాతరం గీతాన్ని ప్రధానోపాధ్యాయులు గాలయ్య, ఇతర ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి ఆలపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ చారిత్రత్మక సందర్భాన్ని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా ఘనంగా వేడుకలు జరుపుకు ంటుందని అన్నారు. భారతదేశ జాతీయోద్యమంలో స్ఫూర్తిని రగిలించిన గీతమని, అది దేశభక్తి, ఐక్యత, త్యాగం, ధైర్యానికి ప్రతీక అని, వందేమాతరం గీతం భరతమాతను నమస్కరించుకునే పాటగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వందేమాతరంఏ150 ఉత్సవ కమిటీ కన్వీనర్ శ్రీధర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నారాయణ మూర్తి, ఉపాధ్యక్షులు గోపతి సురేష్, ఉదయ్ కిరణ్, విజయ్, రాష్ట్ర ఎస్సీ మోర్చా నాయకులు దాసి నాగరాజు, మల్కాజిగిరి మీడియా సెల్ కన్వీనర్ సుమన్ రావు, రెపన్ కాశి, మహిళా మోర్చా భార్గవి రెడ్డి, కార్యదర్శి హరిత, శివప్రసాద్, హరీష్, కోశాధికారి ప్రహ్లాద్, బీజేవైఎం అధ్యక్షుడు భూపాల్ రెడ్డి, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్ల రాష్ట్ర సదస్సు!




తెలంగాణ ఆల్ పెన్షనర్స్,రిటైర్డ్ పర్సన్స్‌అసోసియేషన్ ఆధ్వర్యంలో పెన్షనర్ల రాష్ట్ర సదస్సు సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగింది. ఎంఎన్‌రెడ్డి,ఎంవీఎస్ శర్మ, ఏ.శ్రీకుమార్,పి.కృష్ణమూర్తి తదితరులు ప్రసంగించారు.పి. నారాయణరెడ్డి,ఎం .జనార్ధన్‌రెడ్డి,పి.కృష్ణమూర్తి ఈ సమావేశాలను సమన్వయం చేసారు.6తీర్మా నాలను సభ ఆమోదించింది.పెన్షనర్ల పెన్షన్ సవరణ హక్కును తిరస్కరించే ఉద్దేశ్యంతో ఉన్న ఆర్థిక చట్టం 2025-లోని నిబంధనలను రద్దు చేయాలని వక్తలు డిమాండ్ చేసారు-ముషీరాబాద్,మేజర్‌న్యూస్

## కౌన్సిల్‌లో కార్మికుల విషయంపై మాట్లాడిన కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి

### పెరుగుతున్న జనాభాకనుగుణంగా పారిశుద్య కార్మికుల రిక్రూట్‌మెంట్ జరపాలన్న కార్పోరేటర్




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃజిహెచ్‌ఎమ్‌సి ప్రధాన కార్యాలయంలో మంగళవారం జరిగిన కౌన్సిల్ మీటింగ్‌లో బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి శానిటేషన్, పారిశుద్య కార్మికుల గురించి మాట్లాడార ు. పెరుగుతున్న కాలనీలకు అనుగుణంగా పారిశుద్య కార్మికులను పెంచాలని, బిఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లో పెరుగుతున్న కాలనీలకు అనుగుణంగా కార్మికుల నూతన రిక్రూట్‌మెంట్ జరపాలని కోరారు.

# ప్రబలుతున్న వ్యాధులు

**మొదటి పేజి తరువాయి** :పలు కాలనీలు సాయంత్రం అయ్యిందంటే చాలు దోమలతో ఇబ్బందులకు గురవుతున్నారు. ముఖ్యంగా చెరువు చుట్టు పక్కల ప్రాంతాల్లోని కాలనీల్లో ఈ సమస్య మరీ ఎక్కువయ్యింది. దీంతో ప్రజలు వ్యాధుల భారిన పడుతున్నారు. టైఫాయిడ్,మలేరియా వ్యాధులు ఎక్కువవుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జీహెచ్ ఎంసీ అధికారులు పట్టించుకుని కాలనీల్లో దోమల నివారణకు ఫాగింగ్ చేయాలని కోరుతున్నారు.

# 'గ్రేటర్' పరిధి పెంపు




**మొదటి పేజి తరువాయి**

:నిజాంపేట్, జవహర్‌నగర్, మీర్‌పేట్,బడంగ్‌పేట్,పీర్జాదిగూడ,బోడుప్పల్, షంషాబాద్ ,తుక్కుగూడ, జల్పల్లి, పెద్దఅంబర్‌పేట్, తుర్కయాంజల్, ఆదిబాట్ల,మేడ్చల్, దమ్మాయిగూడ, నాగారం, పోచారం, ఘట్‌కేసర్, గుండ్లపోచంపల్లి,తూముకుంట, కొంపల్లి, దుండిగల్,బోలారం, తెల్లాపూర్, అమీన్పూర్ పైన పేర్కొన్న మున్సిపాలిటీలు ఇకపై జీహెచ్‌ఎంసీ పరిపాలన పరిధిలోకి రానున్నాయి. దీంతో గ్రేటర్ హైదరాబాద్ విస్తీర్ణం గణనీయంగా పెరగనుంది.

## జాతీయ నూతన జన్మ శిశు వారోత్సవంలో పాల్గొన్న ప్రొ.డా. ఎన్.రవికుమార్-అసిస్టెంట్ ప్రొఫెసర్లు డా. వాణి-డా.సంధ్య



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః జాతీయ నూతన జన్మ శిశు వారోత్సవాలను పురస్కరించుకుని మంగళవారం పెట్లబుర్జులోని ప్రభుత్వ మాడరన్ మెటర్నిటీ ఆసుపత్రిలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆసుపత్రి ప్రొఫెసర్ డా. ఎన్. రవికుమార్ మాట్లాడుతూ ప్రతి కుటుంబీకులు గుర్తించుకోవల్సిన ముఖ్యమైన విషయం ఏమిటంటే శిశువు ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని, ఆకాల జననం,ఇన్ఫెక్షన్లు,తగిన పోషణ లోపం వంటి సమస్యలను తగ్గించాలంటే తల్లిదండ్రులు ఈ జాగ్రత్తలు పాటించాలని, సకాలంలో వైద్యుల సలహాలను తీసుకోవడం ఎంతో ముఖ్యమన్నారు. ప్రసవం తర్వాత మొదటి 28 రోజులు శిశువు జీవితంలో అత్యంత కీలకమని,ఈ సమయంలో తల్లి పాలు ఇవ్వడం,శుభ్రమైన వాతావరణం కల్పించడం,టీకాలను సకాలంలో వేయించడంవల్ల శిశువుకు ఎంతో భద్రత కల్పించినట్లు అవుతుందన్నారు. ఇప్పటి ఆధునీక వైద్య సాంకేతకతతో 2.5 కిలోల కన్న తక్కువ బరువుతో పుట్టిన,లేదా నెలలు నిండక ముందే పుట్టిన శిశువులకు మంచి రక్షణతో పూర్తి ఆరోగ్యాన్ని అందించగలవచ్చన్నారు. ప్రేమ,శ్రద్ధ,శుభ్రత,సమయానుసారమైన వైద్యవవేలు అన్ని కలిసినప్పుడే ప్రతి చిన్నారి భవిషత్తు మరింత వెలుగొందుతుందని,శిశు ఆరోగ్యాన్ని కాపాడడం మన అందరి బాధ్యతఅని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొ. డా. వాణి, ప్రొ.డా. సంధ్యలుకూడ పాల్గొని ప్రసంగించారు.

## హయత్ నగర్ జడ్పీ హెచ్ఎస్‌లో ఇన్నోవేషన్ ఫెయిర్




హయత్ నగర్, మేజర్ న్యూస్ః అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హయత్ నగర్ లో ఇన్నోవేషన్ ఫెయిర్ నిర్వహించారు. అందులో విద్యార్థినీ, విద్యార్థులు అనేక వినూత్నమైన ఆలోచనలతో ప్రదర్శనలను రూపొందించి వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇందిరా పాల్గొని, కొత్త కొత్త ఆలోచనలతో తయారుచేసిన ప్రదర్శనలను వీక్షించి విద్యార్థులను ప్రశంసించారు. పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొని ప్రదర్శనలను వీక్షించారు. కార్యక్రమాన్ని నిర్వహించిన అగస్త్య అంతర్జాతీయ ఫౌండేషన్ ఇగ్నేటర్ ఎస్ నరేష్ నాయక్ స్కూల్ తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

# స్ఫూర్తిదాయకం..వందేమాతరం గేయం : బీజేపీ నేత అనిపెద్ది సాయిబాబు

మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : స్వాతంత్ర్యోద్య మ సమయంలో భారతీయుల్లో ఎంతో స్ఫూర్తినింపిన గేయం వందేమాతరమని బీజేపీ సీనియర్ నేత, మౌలాలి డివిజన్ మాజీ అధ్యక్షుడు అనిపెద్ది సాయిబాబు అన్నారు. వందేమాతరం గేయం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ ఆదేశాల మేరకు మంగళవారం మౌలాలిలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులచే సామూ హిక వందేమాతరం గేయాలాపన కార్యక్రమా న్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొ న్న బీజేపీ నేత అనిపెద్ది సాయిబాబు మాట్లా డుతూ ఈ గేయాన్ని రచించిన బంకించంద్ర చటర్జీ గొప్ప దేశభక్తుడన్నారు. అటువంటి మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకుని వెళ్ళాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. వందేమాతర గేయాలాపనలో బీజేపీ మౌలా లి డివిజన్ అధ్యక్షుడు శివ గౌడ్, సీనియర్ నాయకులు లింగారావు, వెంక టేష్ నేత, కిరణ్, వగ్గు మురళీ, ప్రసాద్ చౌదరీ అఖిల్ భరధ్వాజ్, పాఠశాల ఉపాధ్యాయులు , అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.



## 10 ఏండ్ల సాకారం కాంగ్రెస్‌తో సాధ్యం అయింది



హయత్ నగర్, మేజర్ న్యూస్ః 10 ఏండ్ల డబల్ బెడ్ రూమ్స్ ఇండ్ల పంపిణీ కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం, ఎల్బీనగర్ ఇంచార్జి మధు యాష్కి సహకారంతో సుమారు 88 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు రావడం సంతోషంగా ఉందని కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎరుకల నాంచారమ్మ బస్తీ ప్రెసిడెంట్ జగన్నాధం గంగయ్య అన్నారు. మంగళవారం ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 10 ఏండ్ల నుంచి మన్సూరాబాద్ లోని ఎరుకల నాంచారమ్మ బస్తీ లో ఖాళీగా ఉన్న డబల్ ఇండ్లను అక్కడే నివాసం ఉంటున్న అర్హులైన పేదలకు అందజేయడం కాంగ్రెస్ పార్టీ పనితీరుకు నిదర్శనమన్నారు. రంగారెడ్డి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మంత్రి, ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చొరవతో అధికార యంత్రాంగం చకచకా పనులు చేయడంతో అర్హులైన పేదలకు ఇండ్ల పట్టాలు వచ్చాయన్నారు. త్వరలో లబ్దిదారులకు లబ్ది దారులకు ఇండ్ల తాళాలు అందజేసి పేదలకు కిరాయి భాదలు తప్పేలా చూడాలని అధికారులను కోరారు.

## పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్‌ను కలసిన కాంగ్రెస్ నాయకులు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ ను మంగళవారం మల్కాజిగిరికి చెందిన కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు సహకారంతో ఆయనను కలి శారు. పీసీసీ అధ్యక్షుడుని కలిసిన వారిలో మల్కాజిగిరి బీ బ్లాక్ అధ్యక్షుడు తుమట్ల వెంకటేష్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ బీకే శ్రీనివాస్,సీనియర్ నాయకురాలు షేక్ జాన్ బీ, మల్కాజిగిరి, గౌతంనగర్ డివిజన్ ల అధ్యక్షులు సంపత్ గౌడ్, వైనాల ప్రవీణ్ తదితరులు ఉన్నారు



నూతనంగా హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు గా (డీసీసీ అధ్యక్షుడు) నియమితులు అయిన ఎనగల వెంకట్ రామ్ రెడ్డిని మర్యాద పూర్యకంగా కలిసి పుష్ప గుఛం అందించిన రాష్ట్ర ఎస్టీ సెల్ కో ఆర్డినేటర్ రమేష్ నాయక్ , ఎర్రగడ్డ సీనియర్ కాంగ్రెస్ నాయకులు రవి గౌడ్, నగర ప్రధాన కార్యదర్శి, మొహసిన్ ఖురేషి , కృష్ణ కుమార్ , ఇమ్రాన్ , సాయి రూపేష్ , రాము గరు వార్డు సభ్యుడు , మెహతాబ్ , సిద్దు తదితరులు పాల్గొన్నారు. అల్లాపుర్, మేజర్ న్యూస్

## జీహెచ్ ఎంసీలో మున్సిపాలిటీల విలీనానికి బీజేపీ వ్యతిరేకం

**- జీహెచ్ ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి**



హయత్ నగర్, మేజర్ న్యూస్ః 27 మున్సిపాలిటీలను జీహెచ్ఎంసీ లో కలపడాన్ని బీజేపీ వ్యతిరేకిస్తుందని జీహెచ్ ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి అన్నారు. మంగళవారం జరిగిన జీహెచ్ ఎంసీ కార్పొరేటర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వందేమాతరం గీతం ఆలపించిన సమయంలో కొందరు మజ్లిస్ కార్పొరేటర్లు కొందరు కూర్చొని ఉండడం దౌర్భాగ్యమని, వందేమాతర గీతాన్ని రెస్పెక్ట్ చేయని సభ్యులను పదేళ్లపాటు పోటీ చేయకుండా నిషేధించాలన్నారు. సభలో అల్లా హు అక్బర్ అంటూ చిత్ర, విచిత్రంగా ప్రవర్తించారని విమర్శించారు. అదేవిధంగా డివిజన్ల కు కేటాయించిన రెండు కోట్లు ఎక్కడా సరిపోవని, తక్కువ జనాభా ఉన్న డివిజన్లు కు, ఎక్కువ జనాభా ఉన్న డివిజన్ల కు రెండు కోట్లు ఇస్తే ఎలా సరిపోతాయని ప్రశ్నించారు.

# వృద్ధులకు నిత్యావసరాల పంపిణీ




హయత్ నగర్, మేజర్ న్యూస్ః రాచకొండ సీపీ సుధీర్ బాబు ఆదేశాల మేరకు రాచకొండ పోలీస్ కమిషనరేట్ సెక్యూరిటీ కౌన్సిల్ గోల్డెన్ కేర్ ను మహేశ్వరం డిసిపి కె. నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం వృద్ధులకు నిత్యావసరాలను పంపిణీ చేశారు. మహేశ్వరం పోలీస్ స్టేషన్ సీఐ హెచ్.వెంకటేశ్వర్లు మహేశ్వరం పీఎస్ పరిధిలో ఒంటరిగా ఉన్న వృద్ధుల వివరాలను తీసుకొని వాళ్లకు 24/7 అండగా ఉంటూ, వాళ్లకు నిత్యావసర సరుకులు, పండ్లు, అనారోగ్యంగా ఉన్నవారికి మెడిసిన్స్ ఇవ్వడంతో పాటు, రగ్గులను, స్వెటర్స్ ను అందజేశారు. ఈ కార్యక్రమం ద్వారా రాచకొండ కమిషనరేట్ పరిధిలోని వృద్ధ పౌరులకు సంరక్షణ, రక్షణ, గౌరవం అందించడమే ప్రధాన లక్ష్యం మని సీఐ వెంకటేశ్వర్లు అన్నారు. వృద్ధులు సహాయం కోసం సీనియర్ సిటిజన్ హెల్ప్‌లైన్ %-%14567 లేదా రాచకొండ వాట్సాప్ నంబర్ - 8712662111 ద్వారా సంప్రదించవచ్చని సూచించారు.

## మంత్రి శ్రీధర్ బాబుని సత్కరించిన వజ్రేష్ యాదవ్



దుండిగల్ మేజర్ న్యూస్ : మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఇంచార్జ్, ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబును మంగళవారం మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ డీసీపీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ కలిసి తనను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షలుగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్రెడ్డి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్రెడ్డి, టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి, బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## డిసిసి అధ్యక్షుల దీపక్ జాన్‌ను కలిసిన నాగులూరి అరుణ కుమార్ గౌడ్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: మంగళవారం రోజున సికింద్రాబాద్ డిసిసి నూతన అధ్యక్షులు దీపక్ జాన్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన టిపిసిసి కోఆర్డినేటర్ నాగులూరి అరుణ్ కుమార్ గౌడ్, పిసిసి కోఆర్డినేటర్ అన్సారీ, సైఫ్ అలీ ఖాన్, సేవాదళ్ ప్రకాష్, హరీష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి కొండాపూర్‌లో నూతన ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు

### ఎమ్మెల్యే గాంధీకి అధికారులు శుభాకాంక్షలు

శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : డ్రగ్స్ను అరికట్టి యువత అటు వైపు వెళ్లకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండాపూర్ లో ప్రభుత్వం మంజూరు చేసిన నూతన ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎక్సైజ్ సూపర్డెంట్ శ్రీనివాస్ రెడ్డి,ఎక్సైజ్ సీఐ లక్ష్మణ్ గౌడ్, సిబ్బంది ఎమ్మెల్యే గాంధీని వివేకానంద నగర్ లోని ఆయన కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి రహిత శేరిలింగంపల్లి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.ప్రజల భద్రత, చట్టం, న్యాయం పరిరక్షణలో ఎక్సైజ్ శాఖ కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. కొత్త స్టేషన్ ప్రారంభంతో మద్యం అక్రమ రవాణా వినియోగాన్ని మరింత కట్టడి చేయవచ్చని తెలిపారు. ప్రజలకు సేవ చేయడంలో అధికారులు సమర్థంగా వ్యవహరించాలని సూచించారు.విద్యార్థులు యువత మత్తు పదార్థాలు డ్రగ్స్ కు దూరంగా ఉండేందుకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీ ఈ ఎస్ శేరిలింగంపల్లి ఎస్ హెచ్ ఓ



సురేష్ గౌడ్, ఎస్సైలు కిరణ్ కుమార్, మోహన్ తో సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఐద్వా 14వ జాతీయ మహాసభలకు వేదిక హైదరాబాద్




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : అఖిల భారత ప్రజాతంత్ర మహిళాసంఘం (ఐద్వా) 14వ జాతీయమ మహాసభలు 2026 జనవరి 25-28 వరకు నగరంలోని ఆర్టీసీ కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్నట్లు ఐద్వా రాష్ట్ర కమిటీ ప్రకటించింది. ఐద్వా రాష్ట్ర కార్యాలయం బాగ్‌లింగంపల్లి విలేకరుల సమావేశం జరిగింది.సుధాసుందర రామన్ ఐద్వా జాతీయ ఉపాధ్యక్షురాలు ఐద్వా జాతీయ మహాసభల వివరాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షురాలు ఆర్ అరుణజ్యోతి, ప్రధానకార్యదర్శి మల్లు లక్ష్మి పాల్గొన్నారు. వీరితో పాటు నాగలక్ష్మి, పి.ప్రభావతి, బి.సరళ, కేఎన్ ఆశాలత, టి.జ్యోతి, ఎం.భారతి, ఎండీ షబానా బేగం, కవిత పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మహాసభల ప్రచారం నవంర్ 25నుండి ప్రారంభమైందని సుధాసుందర రామన్ తెలిపారు. జిల్లాల్లో ర్యాలీలు, సదస్సులు నిరంతరం జరుగుతాయని తెలిపారు. భారతీయ మహిళ ప్రపంచదేశాల్తో పోల్చితే వెనుకబడి చాలా వెనుకబడి వుందని ఆమె అన్నారు. ట్రంప్-మోడీ చేసుకుంటున్న ఒప్పందాల వల్ల ఉద్యోగం చేస్తున్న మహిళలు తమ ఉపాధిని కోల్పోతున్నారని తెలిపారు. గ్రామీణ జీవనంలో మహిళలు అంతర్జాతీయంగ్బ జరుగుతున్న పరిణామాల వల్ల చితికిపోతున్నారని అన్నారు. మనువాదం వల్ల మహిళలే తీవ్ర నష్టపోతున్నారని, బీజేపీ ప్రభుత్వం దీన్నే అనుసరిస్తుందన్నారు. బీహార్‌లో ఓట్లు తొలగించడం వల్ల మహిళలు ఓటు హక్కును వినియోగించుకోలేకపోయారని అన్నారు.పీఎం మోడీ తీసుకువచ్చిన కొత్త కార్మిక చట్టాల వల్ల మహిళల జీవనం అభద్రతకు లోనవుతుందని, వామపక్ష కార్మిక సంఘాలు కొత్తీ కార్మిక చట్టాలపై చేస్తున్న ఉద్యమాలకు ఐద్వా సంఘీభావం తెలుపుతుందన్నారు. పాఠశాలల్లో, కళాశాలల్లో బాలికలు, విద్యార్థినులపై హింస పెరుగుతుందని అది అరికట్టేందుకు ప్రభుత్వాలు తీవ్రంగా కృషిచేయాలని సుధాసుందర రామన్ పేర్కొన్నారు.

# నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుంది : ఎమ్మెల్యే గాంధీ

హఫీజ్ పేట్,మేజర్ న్యూస్ : పేద ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ కాలనీ కి చెందిన సంపత్ కుమార్ అత్యవసర చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా .. సీఎంఆర్‌ఎఫ్ ఎల్‌ఓసీ నుంచి రూ. 2 లక్షల 50 వేలు మంజూరయ్యాయి. ఈ ఆర్థిక సహాయానికి సంబంధించిన సీఎంఆర్‌ఎఫ్ ఎల్‌ఓసీ పత్రాన్ని బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే గాంధీ అందజేశారు.ప్రజాక్షేమం ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు వేణు గోపాల్ రెడ్డి,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# బార్ అండ్ రెస్టారెంట్స్‌పై భారం మోపుతున్న ఎక్సైజ్ శాఖ

- తెలంగాణ బార్ అండ్ రెస్టారెంట్స్ ఓనర్స్ అసోసియేషన్
- మంత్రి జూపల్లి కృష్ణారావు కార్యాలయం ముందు నిరసన




రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 25 : ఎక్సైజ్ శాఖ ఖజానా నింపడానికి బార్ అండ్ రెస్టారెంట్స్ పై భారం మోపుతుందని తెలంగాణ బార్ అండ్ రెస్టారెంట్స్ ఓనర్స్ అసోసియేషన్ ఆరోపించింది. నష్టాల్లో నడుస్తున్న బార్ లపై జీవో నెంబర్ 145 తీసుకొచ్చి , మరొక భారం వేస్తున్నారని తెలంగాణ బార్ అండ్ రెస్టారెంట్స్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు దామోదర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి రాజు గౌడ్ లు ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తగా తీసుకొచ్చిన జీవోను సవరించి , సమస్యలను పరిష్కరించాలని హైదరాబాద్ రవీంద్రభారతిలోని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కార్యాలయం ముందు ప్లకార్డులు పట్టుకొని నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా దామోదర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి రాజు గౌడ్ లు మాట్లాడుతూ .. అధికారులు చేస్తున్న తప్పిదాల వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని మండిపడ్డారు. తమ వినతి పత్రాలపై స్పందించపోగా తమపైనే కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. సెప్టెంబర్ 30న బార్స్ లైసెన్స్ రెన్యూవల్ ఫీజును 40 లక్షలు చెల్లించామని తెలిపారు. అయితే ఈ నెల 14న తెచ్చిన జీవో ద్వారా అదనంగా 4 లక్షలు చెల్లించాలని ఎక్సైజ్ అధికారులు బెదిరింపులకు పాల్పడుతున్నారని వారు విమర్శించారు . రెన్యూవల్ డేట్ తరువాత విడుదల చేసిన జీవో ను వచ్చే ఏడాది నుండి అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. బార్ లను వేరే చోటుకు మార్చుకునేందుకు 16 లక్షలు ఉన్న ఫీజును 30 లక్షలకు పెంచారన్నారు. అలాగే రెంటల్ అగ్రిమెంట్ లో రిజిస్ట్రార్ లీజ్ డీడీ మినహాయించి, వైన్ షాపులలో పర్మిట్ రూములను నిబంధనల మేరకు నడిచేలా చర్యలు తీసుకోవాలని దామోదర్ గౌడ్, రాజు గౌడ్ లు విజ్ఞప్తి చేశారు. బార్ అండ్ రెస్టారెంట్ పనివేళలు వైన్స్ షాప్స్ కంటే రెండు గంటలు సమయం ఎక్కువ ఉండే వెసులుబాటు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు విజయ్ కుమార్ గౌడ్, కోశాధికారి మోహన్ గౌడ్, ఉపాధ్యక్షుడు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ హస్తలేఖన పోటీలు



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 25 : గత 15 ఏళ్లుగా జాతీయ స్థాయిలో చేతిరాత పోటీలు నిర్వహిస్తూ విద్యార్థుల్లో హస్తలేఖనం పట్ల ఆసక్తిని పెంపొందిస్తున్న సూక్ష్మ స్వచ్ఛంద సంస్థ ఎఎస్ కె ఇండియా సొసైటీ సంస్థ 2025వ సంవత్సరం జాతీయ హస్తలేఖన పోటీలకు విద్యార్థుల నుంచి ఎంట్రీలు ఆహ్వానిస్తోంది. చేతిరాత ప్రాముఖ్యం గురించి తెలియచేయడమే ప్రధాన లక్ష్యంగా పోటీలు నిర్వహిస్తున్నట్లు సంస్థ నేషనల్ కంట్రోలర్ వి. స్టీఫెన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. చేతిరాత వృత్తి జీవితంలో ఎదగడానికి పెద్ద పెట్టుబడి అని, వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించే చేతిరాతను విద్యార్థి దశలోనే చక్కగా తీర్చిదిద్దుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఏటా తాము నిర్వహించే పోటీల్లో మూడు లక్షల మందికి పైగా విద్యార్థులు పాల్గొంటున్నారని ఆయన పేర్కొన్నారు. మొదట ఆయా పాఠశాల స్థాయిలో పోటీ నిర్వహించి ఎంపికైన వారితో జిల్లా, రాష్ట్ర స్థాయితో పాటు జాతీయ స్థాయిలో పోటీ ఏర్పాటు చేసి బహుమతులతో ప్రోత్సహిస్తున్నట్లు వి.స్టీఫెన్ తెలిపారు. ఒకటో తరగతి నుంచి 12వ తరగతి విద్యార్థుల వరకు వివిధ కేటగిరీలలో పోటీల్లో పాల్గొనవచ్చునని తెలిపారు. పోటీల్లో పాల్గొనేందుకు చివరి తేదీ డిసెంబర్ 30వ తేదీ వరకు నమోదు చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు %షిషి.ఱఅఎఱుఅశీశ్రీఎఎజూఱుఎం.షిఎ% వెబ్ సైట్ లేదా 8056001 200 వాట్స్ యాప్ ద్వారా తెలుసుకోవచ్చు అని వి.స్టీఫెన్ తెలిపారు.

## సూర్య నగర్ కాలనీ నుంచి బస్సు ప్రారంభం




హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ డివిజన్ పరిధిలోని సూర్యనగర్ కాలనీ నుంచి బస్సు ప్రారంభం అయ్యింది. స్థానికులకు రవాణా సౌకర్యం మెరుగు పర్చేందుకు స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డితో కలిసి హయత్ నగర్ డిపో మేనేజర్ విజయ్ బస్సు ను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ హయత్నగర్ పరిదిలోని సూర్యానగర్ కాలనీ, పద్మాలయా కాలనీ, మహాగాయత్రీ నగర్, సుబ్రహ్మణ్య కాలని మీదుగా జూబ్లీ బస్టాండ్ కు బస్సు సౌకర్యం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు, ఉద్యోగులు, కాలని వాసులు ఉపయోగించుకోవాలని కార్పొరేటర్ నవజీవన్ రెడ్డి కోరారు.

## ‘ఆరె కటికల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి’



ఆరె కటిక అభివృద్ధిసంఘం రాష్ట్రకమిటీ ఆధ్వర్యంలో సుందరయ్య విజ్ఞానకేంద్రంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది.రూ.500కోట్లతో ఆరె కటికల కార్పొరేషన్ ఇవ్వాలని నేతలు డిమాండ్ చేసారు. బీసీ -డీ నుండి బీసీ -ఏలోకి ఈ కులాన్ని మార్చాలని కోరారు. గ్రామ అభివృద్ధి కమిటీల పేరుతో కొందరు దళారులు తమను దోచుకుంటున్నారని ప్రభుత్వం దీన్ని నిలుపుదల చేయాలని నేతలు కోరారు.భూంపల్లి అశోక్ రాష్ట్ర అధ్యక్షులు చే ఈ సమావేశం నిర్వహించబడింది. -ముషీరాబాద్,మేజర్‌న్యూస్

# ఎస్ఎన్‌డిపి నాలా పనులను వేగవంతం చేయాలి

## - బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజెపి చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి




కర్మంఘాట్,మేజర్ న్యూస్ :చంపాపేట్ డివిజన్ రెడ్డి కాలనీలో జరుగుతున్న ఎస్ఎన్‌డిపి నాలా పనులను అధికారులు ఎస్.ఎన్.డి.పి సూపరిడెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మాధవి లత, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అనురాధ, ఏ.ఈ శివ చైతన్య, నాక్ ఇంజనీర్ అవినాష్ రెడ్డి లతో కలసి కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి సోమవారం పరిశీలించారు.ఈ సందర్భంగా వంగ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ వర్షపు నీటి నాలాతో పాటుగా డ్రైనేజీ వ్యవస్థ కూడా అవసరమైన చోట నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎంతో జటిలమైన రెడ్డి కాలనీ సమస్యను అధిగమించేందుకు ఎస్.ఎన్.డి.పి. కింద మంజూరైన రూ.5 కోట్ల 19 లక్షల నిధులతో నాలా అభివృద్ధి పనులు వేగంగా చేపట్టి ప్రజలకు వరద సమస్యను శాశ్వతంగా పరిష్కరించే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో కురిసిన భారీ వర్షాలకు, వరదలు రెడ్డి కాలనీ నాలా పరిసర ప్రాంతాలు నీట మునగడంతో ప్రజలు పడ్డ ఇబ్బందులు అనేకమని, అటువంటి ఇబ్బందులు తిరిగి రాకుండా నాలా అభివృద్ధి పనులు త్వరితగతిన చేపట్టి పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనుల్లో వేగం పెంచి సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కాలనీవాసులకు ఇబ్బంది కలగకుండా సీవరేజ్ లైన్లు, కేబుల్స్ లైన్స్ మరియు త్రాగునీటి పైప్లైన్ లను నాల మధ్యలో లేకుండా నాల ఇరువైపులా వేయాలని ఈ పనులు జాప్యం లేకుండా వెంట వెంటనే పునరుద్ధరిస్తూ పనులు కొనసాగించాలని అధికారులకు సూచించారు. మరియు ఎస్.ఎన్.డి.పి నాలకు ఇరువైపులా సి.సి రోడ్డు ను కూడా వెంటనే వెయ్యాలి అని కాంట్రాక్టర్ కు చెప్పడం జరిగింది అధికారులు వర్షాకాలం దృష్టిలో పెట్టుకుని ఒకరికొకరు సమన్వయం చేసుకొని పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. పనుల విషయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రక్షణ చర్యలు పాటిస్తూ పనులు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రెడ్డి కాలనీ అధ్యక్షులు మోహన్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ జయేందర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ సమర సింహ రెడ్డి, శ్రీ రామ్ రెడ్డి, నందు, రఘుమ రెడ్డి, యాదగిరి, కోటేశ్వర రావు, అంబయ్య, ప్రభు, కృష్ణ రెడ్డి, శేఖర్ రెడ్డి, మరియు తదితరులు పాల్గొన్నారు.

# బస్తీ బాటతో సమస్యలు పరిష్కారం





అల్లాపూర్ , మేజర్ న్యూస్. కూకట్పల్లి నియోజకవర్గం వేకానంద నగర్ కాలనీలో టి జి ఎస్ పి డి సి ఎల్ అధికారులు సీజీఎం పాండ్యా నాయక్, ఎస్సీ చంద్రశేఖర్, డిఈ శ్యాం కుమార్, ఏఈ రాకేష్ గౌడ్ మరియు వారి సిబ్బందితో కలిసి బస్తీ బాట కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వివేకానంద నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు బొల్లు శ్రీనివాసరావు, రోనంకి జగన్నాథం, నవులూరి రోశయ్య, సంబంధిత అధికారులతో కలిసి కాలనీ మొత్తం పరిశీలిస్తూ, స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ సంబంధిత సమస్యలను అధికారులకు వివరించారు.ఈ సందర్భంగా సంక్షేమ సంఘం అధ్యక్షులు బొల్లు శ్రీనివాసరావు మాట్లాడుతూ…"కాలనీలో పలు చోట్ల ట్రాన్స్‌ఫార్మర్లు లోడ్‌కు మించి పనిచేయడం, ఎల్టీ కేబుల్స్ పాతబడి తరచుగా సమస్యలు రావడం, హెచ్‌టి కేబుల్స్‌లో టెక్నికల్ సమస్యలు రావడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వీటిని శాశ్వత పరిష్కారం కోసం వెంటనే అప్‌గ్రేడ్ చేయాల్సిన అవసరం ఉంది. ప్రత్యేకించి పీక్ అవర్స్‌లో వోల్టేజ్ డ్రాప్ సమస్య ఎక్కువగా ఉంది. కాలనీ అభివృద్ధి దృష్ట్యా ఈ సమస్యలపై అధికారులు అత్యవసరంగా చర్యలు తీసుకోవాలి" అని విజ్ఞప్తి చేశారు.అధికారులు సమస్యలను పర్యవేక్షించి, "ట్రాన్స్‌ఫార్మర్ల అప్‌గ్రేడేషన్, పాత కేబుల్స్ మార్పు, అవసరమైన చోట కొత్త లైన్ల ఏర్పాటు వంటి పనులను దశలవారీగా చేపడతాం. ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటాం" అని భరోసా ఇచ్చారు.కాలనీ వాసులు బస్తీ బాట కార్యక్రమం ద్వారా సమస్యలను ప్రత్యక్షంగా వినిపించుకునేందుకు అవకాశం ఇచ్చినందుకు అధికారులకు అభినందనలు తెలిపారు.

# ఏఐ ఆధారిత ముందస్తు హెచ్చరిక వ్యవస్థతో రోగులకు మరింత భద్రత

## కిమ్స్ ఆస్పత్రిలో సరికొత్త టెక్నాలజీ ఆవిష్కరణ

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: దేశంలోనే ప్రముఖ ఆస్పత్రులలో ఒకటైన కిమ్స్ ఆస్పత్రి ఏఐ ఆధారిత ముందస్తు హెచ్చరిక వ్యవస్థను ఆవిష్కరించింది. దీనివల్ల ప్రధానంగా ఇన్‌పేషెంట్లు చికిత్సలకు ఎలా స్పందిస్తున్నారో అన్న విషయం తెలియడంతో పాటు ప్రతి ఒక్క పేషెంట్ భద్రత గణనీయంగా పెరుగుతుంది. రోగుల విషయంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఎప్పటికప్పుడు తీసుకురావడంలో ఆస్పత్రి నిరంతర నిబద్ధతకు ఈ చొరవ నిదర్శనం. ఈ సరికొత్త వ్యవస్థతో రోగుల కీలక పారామీటర్లు అన్నింటినీ నిరంతరం రిమోట్‌గానే పర్యవేక్షించేందుకు వీలుంటుంది. ఇందుకు వైర్‌లెస్ వేరబుల్ పరికరాలను ఉపయోగిస్తారు. రోగుల పరిస్థితి ఏమైనా మారగానే వెంటనే క్లినికల్ బృందాలకు రియల్ టైంలో ఎలర్టులు వెళ్తాయి. వారు తక్షణం పరిస్థితిని నర్సింగ్, మెడికల్ సిబ్బందికి తెలియజేసి పూర్తి సమన్వయంతో వెంటనే తగిన చికిత్స అందిస్తారు. దీనివల్ల రోగుల సేఫ్టీ ప్రొటోకాల్ మరింత పటిష్ఠం అవుతుంది. ఎవరైనా రోగుల పరిస్థితి క్షీణిస్తుంటే అది మొదలైన వెంటనే గుర్తించేందుకు వీలుంటుంది, పరిస్థితి మరింత విషమించకుండా కాపాడగలరు. ఈ సరికొత్త వ్యవస్థ గురించి కిమ్స్ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ సీఎండి డా. భాస్కర్ రావు మాట్లాడుతూలి ఎప్పటికప్పుడు అత్యాధునిక వైద్య టెక్నాలజీలను అందిపుచ్చుకోవ డంలో సికింద్రాబాద్ కిమ్స్ ఆస్పత్రికి బలమైన



రికార్డు ఉంది. వీటిలో ఆగ్మెంట్ రియాలిటీ అసిస్టెడ్ న్యూరోసర్జరీ, అత్యాధునిక ఇమేజింగ్ సిస్టంలు, ఏఐ ఆధారిత డయాగ్నస్టిక్స్, రోగుల అనుభవాలను పెంచే డిజిటల్ ప్లాట్‌ఫాంలు ఉన్నాయి. ఇప్పుడు ఏఐ ఆధారిత పర్యవేక్షణ వ్యవస్థను కూడా చేర్చడంతో రోగుల పరిస్థితిని నిరంతరం గమనించడానికి, రోగి బెడ్ వద్దే సరైన నిర్ణయాలు తీసుకోవడానికి వీలవుతుంది.

తమ రోజువారీ క్లినికల్ ఆపరేషన్లకు ఏఐ ఆధారిత ముందస్తు హెచ్చరికల వ్యవస్థలను లైఫ్‌సైన్స్ వారి ఇంటెలిజెంట్ మానిటరింగ్ టెక్నాలజీ ద్వారా చేర్చి, కిమ్స్ ఆస్పత్రి వైద్య వ్యవస్థలో తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకుంది. ప్రధానంగా రోగి భద్రత, చికత్స ల్లో సమర్థత, రోగుల అనుభవాల విషయంలో గణనీయమైన మెరుగుదల సాధిస్తోంది.

# మల్కాజిగిరిలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి: వినయ్




మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : వచ్చే నెల (డిసెంబర్) 3వ తేదీన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో ఘనంగా నిర్వహించాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు ఎన్.వినయ్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఫర్ డెవలప్ మెంట్ అఫ్ డిజైబుల్ అఫ్ సొసైటీ అధ్యక్షుడు ఆర్.శంకర్ నాయక్ కోరారు. మంగళ వారం వారు, మల్కాజిగిరి డిప్యూటి కమిషనర్ జాకీయా సుల్తానాను తన కార్యాలయంలో కలిసి వినతిపత్రం సమ ర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 26వ తేది బుధవారం ఆర్ కె పురం గ్రౌండ్ లో నిర్వహించే దివ్యాంగుల ఆటల పోటీలకు డీసీ జకియా సుల్తానా తప్ప కుండా హాజరు కావాలని కోరారు. మల్కాజిగిరిలో దివ్యాం గుల కోసం సేవ చేసే వారిని గుర్తించి వారికి ప్రభుత్వం తరపున సన్మానం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆఫ్టబ్, అహ్మద్, పెంటమ్మ, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# మౌలాలి ఫ్లై ఓవర్‌పై రోడ్డు ప్రమాదం

## -ప్యాసింజర్ ఆటోను ఢీకొట్టడంతో ఇద్దరికి గాయాలు

## -వేగం అదుపు తప్పి డివైడర్ ఎక్కిన కారు




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి నుంచి లాలాపేట్ వైపు అతివేగంతో వెళుతున్న ఓ కారు మౌలాలి ఫ్లైఓవర్ పైన అదుపు తప్పి డివైడర్ ను, పూలకుండీలను ఢీ కొట్టింది. అంతటితో ఆగకుండా ఎదురుగా వస్తున్న ఆటోను, కారు ఢీకొట్టడంతో ఈ ఘటనలో ఆటో డ్రైవర్‌తో పాటు, ఓ మహిళా ప్రయాణికురాలు గాయపడ్డారు. డివైడర్ మధ్యలో ఏర్పాటు చేసిన పూలకుండీలు ధ్వంసమై నాయి.సమాచారం అందుకున్న మల్కాజిగిరి ట్రాఫిక్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ నర్సింహారెడ్డి, తన సిబ్బందితో కలిసి హుటా హుటిన సంఘట నా స్థలానికి చేరుకున్నారు. గాయపడిన ఇద్దరు బాధితులను వైద్య చికి త్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఫ్లై ఓవర్ పై తీవ్రంగా ట్రాఫిక్ జామ్ ఏర్పడటంతో ఇన్‌స్పెక్టర్, ఆయన సిబ్బంది చేత వెంటనే ట్రాఫిక్ ను క్లియర్ చేయించారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఆలయంలో ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటు



కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్ : దిల్సుఖ్నగర్లోని గడ్డి అన్నవర క్షేత్రం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవస్థానంలో మంగళవారం వాసవి క్లబ్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఆర్వో వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిలగా కే లక్ష్మణ్ రాజ్యసభ సభ్యులు,ఎమ్మెల్సీ బగ్గారపు దయానంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ హైదరాబాద్ అధ్యక్షులు దేవత శ్రీనివాసరావు మాట్లాడుతూ వాసవి క్లబ్ సేవా కార్యక్రమంలో ఎప్పుడైనా ముందు ఉంటుందని, పేదవారికి ఏ అవసరం ఉన్న ముందుండి వారికి సేవ చేసుకుంటుందని ,ఆధ్యాత్మిక సేవ కార్యక్రమాలలో పాలుపంచుకుంటుందని మరియు ఇతర పలు సేవా కార్యక్రమాలు ముందుంటుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో దేవరం లింగారెడ్డి దేవాలయ చైర్మన్, కోశాధ్యక్షులు వక్క లంక శ్రీనివాసరావు, భాషాపాక సంతోష్, ప్రొద్దుటూరు కుమారస్వామి,వాసవి క్లబ్ జనరల్ సెక్రెటరీ కేవీ లక్ష్మీనారాయణ, కోశాధికారి చింతల్గట్ శ్రీరామ్, మేడం రాంబాబు, కూన వెంకట గోపాలకృష్ణ, పబ్బతి రవి ప్రసన్న, ప్రొద్దుటూరు వేణుగోపాల్, బీజేపీ నాయకులు లింగాల హరి గౌడ్, రాంరెడ్డి, గడ్డి అన్నారం బీజేపీ అధ్యక్షులు దాసరి ప్రకాష్, సుబ్బారెడ్డి, సందీప్ పాల్గొన్నారు.



జూబ్లీహిల్స్ నియోజకవర్గం శాసన సభ్యులు వి. నవీన్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయము లో కంటెస్టెడ్ ఎమ్మెల్యే పి. విజయ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి తమ విజయానికి చేసిన కృషికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా విజయ రెడ్డి నవీన్ యాదవ్‌కి మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.

జూబ్లీ హిల్స్/ మేజర్ న్యూస్



# నూతన 'లేబర్ కోడ్'ల అమలును మానుకోవాలి

## - టియుడబ్ల్యుజె-ఐజెయు రౌండ్ టేబుల్ సమావేశంలో తీర్మానం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :కేంద్ర ప్రభుత్వం అమలులోనికి తీసుకొచ్చిన నూతన 'లేబర్ కోడ్'లను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయవద్దని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేయాలని టియుడబ్ల్యుజె–ఐజెయు, కేంద్ర కార్మిక సంఘాలు తీర్మానించాయి. నూతన లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సంయుక్త కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ధర్నాలతో పాటు ఇందిరాపార్క్ వద్ద 'కార్మికుల తలపెట్టనున్న నిరసన గళం' కార్యక్రమంలో పాల్గొని, విజయవంతం చేయాలని రౌండ్ టేబుల్ సమావేశం పిలుపునిచ్చింది. తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టియుడబ్ల్యుజె) అధ్యక్షుడు కె.విరాహత్ అలీ అధ్యక్షతన బషీర్‌బాగ్‌లోని దేశోద్ధారక భవన్‌లో మంగళవారం రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమి చైర్మన్, ఐజెయు జాతీయ అధ్యక్షులు కె.శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లతో కార్మికులతో పాటు వైట్ కాలర్ ఉద్యోగులు పరోక్షంగా తమ హక్కులను కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధాని మోడి కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ కనీసం కార్మిక సంఘాల నేతలతో చర్చించకుండానే నూతన లేబర్ కోడ్‌లను అమలు చేయడం ఆశ్చర్యకరమన్నారు. నూతన లేబర్ కోడ్‌లపై ప్రధాన మీడియాలు చర్చలు పెట్టకపోవడం విడ్డూరమని, కార్పొరేట్ శక్తుల చేతుల్లో మీడియా బంది అయిపోయిందని విమర్శించారు. రాబోయే రోజుల్లో న్యాయవ్యవస్థ కూడా రాజకీయ నాయకుల చేతుల్లోకి వెళ్లిపోవడం ఖామమనే అభిప్రాయం వ్యక్తమవుతోందన్నారు. ప్రభుత్వాలు అవలంభిస్తున్న విధానాలతో వర్కింగ్ జర్నలిస్టు అంటే మెడికల్ రిప్రజెంటివ్ ఉద్యోగంతో సమానంగా చూస్తున్నారని శ్రీనివాస రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ 26 మందితో కమిటి వేసి 1955లో మొదటి న్యూస్ పేపర్ యాక్ట్ తీసుకొచ్చారని గుర్తు చేశారు. దాని ఫలితమే ప్రస్తుత ఆర్ఎన్ఐ, ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా(పిసిఐ) ఏర్పాటు, జర్నలిస్టల అపాయింట్‌మెంట్స్, 6 గంటల పని, మహిళ రక్షణ, సెలవులు తదితరవి జర్నలిస్టులకు రక్షణగా నిలుస్తున్నాయని ఆయన వివరించారు. మొదట్లో వేతన సవరణ ప్రతి సంవత్సరం అమలు చేసేవారని, కాలక్రమేణ 3 నుంచి 5 సంవత్సరాలకు పెరిగిందని, ప్రస్తుతం వేతన సవరణ అమలు 15 సంవత్సరాలు దాటినప్పటికీ చేయడం లేదన్నారు. అల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు పివి.కృష్ణ రావు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారం చెపట్టినప్పటీ నుంచి బ్యాంకింగ్ వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమవుతోందన్నారు. ఐఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి ఆర్.డి. చంద్రశేఖర్ మాట్లాడుతూ కేంద్రం అమల్లోకి తెచ్చిన నూతన లేబర్ కోడ్‌లతో 'కంపెనీలకు లాభం, కార్మికులకు నష్టం' అని అన్నారు. ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు ఏండి. యూసుఫ్ మాట్లాడుతూ కార్మికుల సమస్యలపై పోరాడే యూనియన్లను లేకుండా చేయడమే లక్ష్యంగా మోడి ప్రభుత్వం నూతన లేబర్ చట్టాలను తీసుకొచ్చిందని విమర్శించారు. టియుసిఐ నాయకుడు సూర్యం మాట్లాడుతూ నూతన లేబర్ చట్టాల ద్వారా గిగ్ వర్కర్లకు మేలు జరుగుతుందని ప్రధాని మోడి చెప్పడం హాస్యాస్పదమన్నారు. ఐఎఫ్‌టియు ప్రధాన కార్యదర్శి ఎస్.ఎల్. పద్మ మాట్లాడుతూ సత్యమేవ జయతే–శ్రమయేవ జయతే అని మోడి ప్రభుత్వం కార్మికుల శ్రమను దొపిడీ చేస్తుందన్నారు. ఐజెయు స్టీరింగ్ కమిటీ సభ్యులు దేవులపల్లి అమర్ మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన లేబర్ కోడ్‌లు శుష్క ప్రియులు– శూన్య హస్తాలు అనే సామేత చందంగా ఉందని ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో టియుడబ్ల్యుజె రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామనారాయణ, ఉప ప్రధాన కార్యదర్శి బి. రాములు, కార్యదర్శి వి. యాదగిరి, హెచ్యుజె అధ్యక్షులు శిగా శంకర్ గౌడ్, చిన్న పత్రికల సంఘం అధ్యక్షులు యూసఫ్, ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. బాలరాజ్, కార్యదర్శి బి. వెంకటేశం, ఐ.ఎఫ్.టి.యు నాయకులూ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# 'సింగరేణి డిస్మిస్ కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి'

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః సింగరేణి డిస్మిస్ కార్మిక సంఘం సమావేశం సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగింది. ఎమ్మెల్సీ కోదండరాం, తెలంగాణసాంస్కృతిక సారథి ఛైర్మెన్ వెన్నెల గద్దర్ కార్మికులకు సంఘీభావం తెలిపారు. కార్మిక శాఖామంత్రితో, సింగరేణి సీఎండీ తోనూ మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని ప్రొ.కోదండరాం పేర్కొన్నారు. తన తండ్రి గద్దర్ ఈ కార్మికులకు అండగా నిలిచారని ఈ స్ఫూర్తిని కొనసాగిస్తామని వెన్నెల గద్దర్ పేర్కొన్నారు.జీ.సామయ్య అధ్యక్షులు, నారాయణ కార్యదర్శి,సత్యనారాయణ, ప్రభాకర్,తిరుపతినేతలు పాల్గొని తమ సమస్యలను వివరించారు.1993–2010 మధ్యకాలంలో చిన్న కారణాలతో సుమారు 6వేల మంది ఉద్యోగులను తొలగించారని ఆవేదన వ్యక్తంచేసారు. ఇప్పుడు చనిపోయిన వారు చనిపోగా మిగిలింది 1వెయ్యిలోపే వివిధ విభాగాల్లో కార్మికులు ఉన్నారని, వారిని వెంటనే



విధుల్లోకి తీసుకోవాలని, నష్టపరిహారం ఇప్పించాలని కోరారు. ప్రభుత్వం తొలగించిన కార్మికులకు న్యాయం చేయాలని వారు వేడుకున్నారు.

# వైభవంగా కేళిక కూచిపూడి నృత్యోత్సవం

### ప్రత్యేక ఆకర్షణగా దేవళ్ల అక్షర



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 25 : శారద కళాక్షేత్రకు చెందిన 60 మంది విద్యార్థులు ప్రదర్శించిన సోలో నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను మంత్రముగ్ధుల్ని చేశాయి. రవీంద్రభారతిలో శారద కళాక్షేత్ర ఆధ్వర్యంలో నిర్వహించిన కేళిక –2025 కుచిపూడి నృత్యోత్సవం అత్యంత వైభవంగా వైభోపేతంగా సాగాయి. నృత్యోత్సవ వేడుకలో ప్రత్యేక ఆకర్షణగా దేవళ్ల అక్షర ప్రదర్శన నిలిచింది. కూచిపూడి భాగవత్తులు, యక్షగానం వంటి ప్రాచీన కళారూపాల్లో నర్తకి స్వయంగా పాడుతూ.. నృత్యం చేసే సంప్రదాయాన్ని అక్షర తన ప్రదర్శనలో చక్కగా పునరావృతం చేసింది. అక్షర తానే స్వయంగా పాడుతూ.. అభినయించింది. భామాకళాపంలోని ధర్వు 'లేఖ'ను ఆమె స్వయంగా పాడుతూ నర్తించి



అద్భుతంగా నర్తించింది. అక్షర స్వరంతో అందించిన 'భామా కలాపం 'లేఖకు ఆమె చేసిన నృత్యాభినయం ప్రేక్షకుల నుంచి విశేషమైన ప్రశంసలు అందుకుంది. గానం%–%నృత్యం రెండింటినీ సమన్వయంతో, నైపుణ్యంతో సమర్థవం



తంగా ప్రదర్శించడం ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. కేవలం 14 ఏళ్ల వయసులోనే ఇంత పరిపక్వత, భావవ్యక్తీకరణ, ఆహార్యం, ఉచ్చారణ, నృత్యభావాల సూక్ష్మతను అక్షర అత్యంత శ్రద్ధగా ప్రదర్శించింది. కార్యక్రమాన్ని గురువు భావన పెదప్రోలు మార్గ దర్శకత్వంలో విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమానికి కళారత్న, కెవి సత్యనారాయణ కుచిపూడి గురువు, రచయిత, సినీ నృత్యదర్శకుడు ప్రముఖ నర్తకి, నటి జ్యోతి రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని కళాకారులను అభినందించారు.

# మనసు నీదైన వేళ పుస్తకావిష్కరణ



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 25 : ప్రముఖ రచయిత్రి కందాళ పద్మావతి రచించిన మనసు నీదైన వేళ పుస్తకావిష్కరణ సభ హృది ఫౌండేషన్ , తెలంగాణ భాషా సాంస్కృతి శాఖ సౌజన్యంతో రవీంద్రభారతి లోని సమావేశ మందిరంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకుడు డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పద్మావతి తెలుగు ఉపాధ్యాయురాలిగా విధులను నిర్వహిస్తూనే చిన్నప్పటి నుంచి కవిత్వాన్ని రాయడం అవలంబించిందన్నారు. బాహ్య సౌందర్యాన్ని కాకుండా అంతః సౌందర్యాన్ని ప్రేమించినప్పుడే నిజమైన ప్రేమకు నిదర్శమని అద్భుతంగా పుస్తకంలో తెలియజేశారని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని పుస్తకాలు రచించాలని ఆకాంక్షించారు. సభాధ్యక్షత వహించిన ప్రముఖ సాహితివేత్త ఆచార్య మసన చెన్నప్ప మాట్లాడుతూ.. మనిషిలో ప్రేమతత్వం కొరవడం వల్లే సమాజంలో అనేక అనర్థాలకు దారి తీస్తుందని తెలిపారు . భ్రష్టు పడుతున్న సమాజానికి దిక్సూచిలా పద్మావతి కవిత్వం ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కేంద్ర సాహిత్య అకాడమీ సలహా మండలి సభ్యుడు డాక్టర్ నాలేశ్వరం శంకరం, ఆచార వంగరి త్రివేణి, ప్రముఖ గాయని దివాకర్ల సురేఖా మూర్తి, లక్ష్మీ నరసింహస్వామి ఆలయ చైర్మన్ శని గరం కమలాకర్ రెడ్డి, వేల్పురి నరసింహచార్యులు , సాహితీవేత్త మిద్దె సురేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# వాసవీ క్లబ్ సేవలు మరువలేనవి




హయత్ నగర్, మేజర్ న్యూస్ః వాసవీక్లబ్ సేవలు మరువలేనివని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. మంగళవారం వనస్థలి పురంలోని వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయం ప్రాంగణంలో జరిగిన వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రాంతీయ సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో ఆర్య వైశ్యులు అన్ని స్థానాల్లో పోటీ చేయాలని రాజకీయంగా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. తాను ఎల్లప్పుడూ అండగా ఉంటాను అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వీఎన్ గోల్డెన్ కేసీజీఎఫ్ అంచూరి శ్రీనివాస్, అడ్మిన్ వైస్ ప్రెసిడెంట్ తదితరులు పాల్గొన్నారు.

# హింస నిర్మూలన దినోత్సవం



హయత్ నగర్, మేజర్ న్యూస్ః ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్ నగర్లో అంతర్గత ఫిర్యాదుల విభాగాన్ని, సమాజంలో మహిళలపై జరుగుతున్న హింస నిర్మూలన కోసం మంగళవారం అంతర్జాతీయ దినోత్సవంలో భాగంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ సురేష్ బాబు, వైస్ ప్రిన్సిపాల్ ఇందిర హాజరయ్యారు. మహిళా అధ్యాపకులు డాక్టర్ గీతా నాయక్, ప్రొఫెసర్ నాగేంద్ర, మహిళా సాధికారత విభాగం కన్వీనర్ డాక్టర్ అపర్ణ చతుర్వేది, ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీ కన్వీనర్ డాక్టర్ అనిత మాట్లాడుతూ నేరాలు, హింస నుండి తమను తాము ఎలా రక్షించుకోవాలో విద్యార్థులకు అవగాహన కల్పించారు.

# పామ్ ఆయిల్ సైన్స్, ఆరోగ్యం, ఆవిష్కరణ, స్థిరత్వం అంశంపై సెమినార్ సెషన్



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: కోల్‌కతాలోని గోల్‌పార్క్‌లోని రామకృష్ణ మిషన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కల్చర్ లో కోల్‌కతాలోని మలేషియా పామ్ ఆయిల్ కౌన్సిల్ సహకారంతో జాదవ్‌పూర్ విశ్వవిద్యాలయం మద్దతుతో ఆయిల్ టెక్నాలజిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, తూర్పు జోన్, "కొవ్వులు, నూనెలు, ఆహారం అనుబంధ పరిశ్రమలలో ఉద్భవిస్తున్న స్థిరమైన ప్రక్రియ సాంకేతికతలు ఉత్పత్తులు" ( 2025) పై 80వ వార్షిక సమావేశం అంతర్జాతీయ సమావేశంలో భాగంగా ఒక సెమినార్ సెషన్ నిర్వహించింది."పామ్ ఆయిల్‌ను ఆవిష్కరించడం: సైన్స్, సొసైటీ, ఆవిష్కరణ, స్థిరత్వం ముందుకు సాగడం" అనే అంశంపై జరిగిన సెమినార్ సెషన్, ప్రపంచంలోని అత్యంత చర్చనీయాంశమైన వ్యవసాయ వస్తువులలో ఒకదానికి స్పష్టత, ఆధారాల ఆధారిత అంతర్దృష్టి మరియు నిర్మాణాత్మక సంభాషణ ను తీసుకురావడానికి రూపొందించబడిన ఒక మైలు రాయి చొరవ.పామ్ ఆయిల్ ప్రపంచ ఆహారం, శక్తి వినియోగదారు-వస్తువుల వ్యవస్థలకు మూల స్తంభంగా ఉంది, అయినప్పటికీ ఇది సంక్లిష్టమైన సామాజిక, పర్యావరణ మరియు ఆర్థిక చర్చల ఖండన వద్ద ఉంది. ఈ చొరవ శాస్త్రవేత్తలు, పరిశ్రమ నాయకులు, వైద్య నిపుణులు,విధాన నిర్ణేతలు, కమ్యూనిటీ వాటాదారులు స్థిరత్వ ఆవిష్కర్తలను కలిసి పామ్ ఆయిల్ భవిష్యత్తు కోసం సమతుల్య, పరిష్కారాలపై దృష్టి సారించిన మార్గాన్ని రూపొందించింది. ఈ సెమినార్ ప్రత్యేకంగా చాలా కాలంగా ఉన్న అపోహలను ప్రస్తావించింది, పామ్ ఆయిల్ ట్రాన్స్-ఫ్యాట్-రహితమైనది,యాంటీ ఆక్సిడెంట్ల తో సమృద్ధిగా ఉంటుంది. సమతుల్య కొవ్వు ఆమ్ల కూర్పును కలిగి ఉంటుంది, ఇది భారతీయ వంటశాలలకు సరిపోయే పోషక సమతుల్య మరియు స్థిరమైన వంట నూనెగా మారుతుందని హైలైట్ చేసింది . ఈ చొరవ యొక్క ప్రధాన అంశం అత్యాధునిక పరిశోధన, పారదర్శక కమ్యూనికేషన్‌కు నిబద్ధత. వ్యవసాయ శాస్త్రం,భూ వినియోగ మార్పు, జీవవైవిధ్యం, వాతావరణ ప్రభావాలు సరఫరా-గొలుసు ధృవీకరణపై అంతర్-విభాగ అధ్యయనాల ద్వారా, పామ్ ఆయిల్ ఉత్పత్తి వెనుక ఉన్న శాస్త్రాన్ని దాని ప్రపంచ పాదముద్ర ను నిర్వీర్యం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. పామ్ ఆయిల్ ఆసియా, ఆఫ్రికా లాటిన్ అమెరికా అంతటా లక్షలాది మంది చిన్న రైతుల జీవనోపాధికి మద్దతు ఇస్తుంది. పామ్ ఆయిల్ ఆవిష్కరణ పరిశ్రమ యొక్క మానవ కోణాలను హైలైట్ చేస్తుంది, వీటిలో సమానమైన వాణిజ్యం, గ్రామీణాభివృద్ధి ఈ రంగం యొక్క ముఖ్యమైన సామాజిక-ఆర్థిక సహకారాలతో పామ్ సాగు యొక్క సాంస్కృతిక ప్రాముఖ్యత ఉన్నాయి. ఈ సెమినార్ సెషన్ భారత ప్రభుత్వం ఆగస్టు 2021లో ప్రారంభించిన నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ - ఆయిల్ పామ్ కి అనుగుణంగా జరిగింది. స్థిరత్వం ఈ చొరవ యొక్క ప్రధాన అంశంగా మిగిలిపోయింది. పామ్ ఆయిల్ ఆవిష్కరణల వంటి ప్రపంచ చట్రాలతో సమలేఖనానికి మద్దతు ఇస్తుంది. ఈ చొరవ పామ్ ఆయిల్ యొక్క సంక్లిష్టతలను లోతుగా అర్థం చేసుకోవడానికి బాధ్యతాయుతమైన, సైన్స్ ఆధారిత పురోగతి కోసం మార్గాలను అన్‌లాక్ చేయడానికి అంకితమైన క్రాస్-సెక్టార్, బహుళ-భాగస్వామ్య వేదిక, పారిశ్రామికవేత్తలు, పరిశోధకులు వినియోగదారులతో సహా అన్ని వాటాదారులను నిర్మాణాత్మకంగా సహకారంతో పాల్గొనేలా చేస్తుంది. ఇది పామ్ ఆయిల్ రంగంలో అవగాహనను మార్చడానికి బాధ్యతాయుతమైన పురోగతిని నడిపించడానికి ఒక సమగ్ర చొరవ.

# గీతంలో మోహినియాట్టం పుస్తక పరిచయం

## ప్రపంచ నలుమూలల నుంచి వర్చువల్‌గా పాల్గొన్న 50 మంది అధ్యాపకులు, పరిశోధకులు

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: హైదరాబాదు లోని గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్ హెచ్ఎస్) మంగళవారం 'మోహినియాట్టం: ఎ రీడర్, 1%ౖ%2 ప్రతులను' పరిచయం చేయడానికి వర్చువల్ కార్యక్రమాన్ని నిర్వహించింది. ప్రపంచ నలుమూలల ఉన్న ప్రఖ్యాత ప్రొఫెసర్లు, పరిశోధకులు దాదాపు 50 మంది ఇందులో పాల్గొన్నారు. జీఎస్ హెచ్ఎస్ లోని లలిత, ప్రదర్శన కళల విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ మైథిలి మరాట్, ఐఐటీ భువనేశ్వర్ లోని మానవతావాద అధ్యయన విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కావ్య కృష్ణ ఈ పుస్తకానికి సంపాదకీయం వహించారు. తొలుత, జీఎస్ హెచ్ఎస్ డైరెక్టర్ డాక్టర్ శామ్యూల్ తరు, నృత్య పరిశోధన యొక్క పరిధిని సాంకేతికత, సౌందర్యశాస్త్రం దాటి విస్తృతం చేయవలసిన అవసరాన్ని నొక్కి చెప్పారు. జాతీయవాదం, వలసవాదానంతర, ఇతర సామాజిక-రాజకీయ చట్రాలతో దానిని అన్వేషించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా పది మంది ప్రముఖ ప్యానలిస్టులు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. నృత్య పరిశోధనకు అభివృద్ధి చెందుతున్న విధానాల గురించి, సమకాలీన అజెండాల ద్వారా గతం యొక్క దృక్పథాలు ఎలా రూపొందించబడుతున్నాయో కొలంబియా విశ్వవిద్యాలయంలోని బర్నార్డ్ కళాశాల ప్రొఫెసర్ ఉత్తర ఆశా వివరించారు. మోహినియాట్టంలో తన పరిశోధన ఆధారిత దేశీ కచేరీ నుంచి అంతర్దృష్టులను సీనియర్ గురు నిర్మలా పనిక్కర్ పంచుకున్నారు. మోహినియాట్టం సంగీత సంప్రదాయాల అన్వేషణను కళాకారిణి-పండితురాలు డాక్టర్ దీప్తి ఓంచేరి వివరించారు. తన అమ్మమ్మ వారసత్వాన్ని, ప్రపంచవ్యాప్తంగా నృత్య రూపాన్ని విస్తరించడానికి చేసిన ప్రయత్నాలను మూడవ తరం కళాకారాణి స్మిత రాజన్ విశదీకరించారు. కేరళ నుంచి కోల్ కతా వరకు మోహినియాట్టం ప్రయాణం, దాని సాంస్కృతిక పెరుగుదల గురించి ఫుల్ బ్రైట్ స్కాలర్ డాక్టర్ ప్రియదర్శిని ఘోష్ చర్చించారు.




ఇతర వక్తలలో డాక్టర్ అనిషా రాజేష్ (హ్యూస్టన్), డాక్టర్ శ్వేత మంగళత్ (కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ ప్రెస్, యూకే), డాక్టర్ కె.అమిత్ (కేరళ కౌన్సిల్ ఫర్ హిస్టారికల్ రీసెర్చ్), డాక్టర్ అశ్వతి రాజన్ (రాజగిరి కళాశాల) తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమ నిర్వహణపై పలువురు తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమం అంతర్దృష్టితో కూడిన స్ఫూర్తిదాయకమైనదిగా మమతా వి. కుమార్ అభివర్ణించారు. మోహినియాట్టం యొక్క విస్తృతమైన, సమగ్ర అవగాహనను ఈ కార్యక్రమం ప్రదర్శించిందని మాళవిక అజికుమార్ ప్రశంసించారు. సవరించిన సంపుటాలు భారతీయ నృత్య పరిశోధనలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తాయి. ఇది మోహినియాట్టంపై తొలిసారిగా సమగ్ర అవగాహనను కల్పిస్తోంది. ముఖచిత్రాన్ని బాల కళాకారిణి అవంతిక అనూప్ రూపొందించగా, అవి ఒక ప్రత్యేకమైన, వ్యక్తిగత స్పర్శను ఈ ప్రచురణలకు జోడించాయి.

# వైభవంగా 'నిర్మల నృత్య నికేతన్' 25వ వార్షికోత్సవం!!

## దక్షిణ సంస్కృతి నృత్య సమ్మేళనం,నాట్యఝరి నేషనల్ డ్యాన్స్ ఫెస్టివల్!!






ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : నిర్మల నృత్య నికేతన్ 25వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. 'నృత్య నిర్మల లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు 2025'-ను నృత్యకళాధర,కళారత్న పసుమర్తి రామలింగ శాస్త్రికి(సెంట్రల్ యూనివర్సిటీ) ఈ సంద ర్భంగా ప్రదానం చేసారు.నృత్యనిర్మల 'యువకళారత్న 2025'-పొత్తిని శ్రీనివాసరావుకు ప్రదానం చేసారు. ఘనంగా సత్కరించారు. టి.ప్రవీణ్ కుమార్,స్వాతి చెల్లూరి ,సురేశ్ బాబురావు,కే.అన్వేష్, డా.నిర్మల విశ్వేశ్వర రావు(ప్రధాన కార్యదర్శి),విశ్వేశ్వరరావు- ఈ వేడుకలను నిర్వహిం చారు.ఆంధ్రనాట్యం- నర్తన(భామాకలాపం), ,భరతనాట్యం(శాలిని బాలసుబ్రమణియన్, ముంబై),కూచిపూడి-సంచలన క్రిష్ణ,సమ్మోహన క్రిష్ణలు ప్రదర్శించారు. గురువులు-కామేశ్వరి,సంగీత యెల్జాల ,అనురాధాదేవి, శ్రవంతిరెడ్డి,ప్రసన్నారాణి,. వైష్ణవి ,టి.ప్రవల్లిక, కావ్య, సంధ్యాపవన్, ఝాన్సీరాణి,శ్వేత గైక్వాడ్,-పాల్గొన్నారు. సంస్థ వీరిని సత్కరించింది. శ్రీనివాస్‌రెడ్డి(అవంతిక కన్‌స్ట్రక్షన్స్,ఎండీ),నిర్మలాప్రభాకర్ , శ్రీనివాస్ రావు(ఇస్రో), క్రిష్ణారెడ్డి(తెలుగు యూనివర్సిటీ), లక్ష్మీనారాయణ (ఆధ్యాత్మికవేత్త), రాధా,.కిరణ్మయి.బి.-ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. నాట్యశ్రేష్ట -నృత్యగురువులకు, నాట్యదీపిక, నాట్యమయూరి-కళాకారులకు ప్రదానం చేసారు.



గడ్డి అన్నవరక్షేత్రం శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామి దేవస్థానములో శ్రీమన్నారాయణీయం 50దశకముల పారాయణం మరియు విష్ణు సహస్ర నామ, లలిత సహస్ర నామ, సౌదర్యలహరి పారాయణములు, గురువు శ్రీమతి కొండూరు పద్మావతి ఆధ్యాత్మిక వేత్త వారితో పాటు వారి బృందము 300 మంది సభ్యులచే కలసి నిర్వహించారు. ఈకార్యక్రమం కనులకు నిండుగా కొండూరు పద్మావతి నిర్వహించడం జరిగిందీ. తదనంతరం ప్రసాదములు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని స్వీకరించారు. ఈకార్యక్రమంలో ఆలయ చైర్మన్ దేవరం లింగారెడ్డి, కోషాధికారి వక్కలంక శ్రీనివాస్ రావు, కార్యనిర్వాహక కార్యదర్శి భాషపాక సంతోష్ కుమార్, కుమార స్వామి పాలుగొన్నారు. కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్

# మహీంద్రా విశ్వవిద్యాలయం, బజాజ్ ఆటో భాగస్వామ్యం - ఇంజనీరింగ్ విద్యార్థులకు నైపుణ్య శిక్షణ




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: మహీంద్రా విశ్వవిద్యాలయం తన క్యాంపస్‌లో బజాజ్ ఇంజినీరింగ్ స్కిల్స్ ట్రైనింగ్ (బెస్ట్) కేంద్రం ఏర్పాటు చేయడానికి బజాజ్ ఆటో లిమిటెడ్తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఈ ఎంఓయూపై మహీంద్రా విశ్వవిద్యాలయం వైస్ చాన్స్‌లర్ డాక్టర్ యజులు మేడు?రి, బజాజ్ ఆటో లిమిటెడ్ సీఎస్ఆర్ వైస్ ప్రెసిడెంట్ సుధాకర్ గుడిపాటి సంతకాలు చేశారు. బజాజ్ ఆటో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద ఏర్పాటు చేస్తున్న ఈ కేంద్రం ఇంజినీరింగ్ విద్యార్థులకు పరిశ్రమ అవసరాలకు తగ్గ నైపుణ్యాన్ని అందించడంపై దృష్టి పెడుతుంది. ఈ కేంద్రం రెండు ప్రధాన విభాగాల్లో శిక్షణ అందించనుంది. అవి.. అధునాతన తయారీ (ఇండస్ట్రీ 4.0 %ౖ% ఐఓటీ), ఫర్మ్‌వేర్ డెవలప్‌మెంట్. ఈ సందర్భంగా మహీంద్రా విశ్వవిద్యాలయం వైస్ చాన్స్‌లర్ డాక్టర్ యజులు మేడు?రి మాట్లాడుతూ వివిధ పరిశ్రమలలో మారుతున్న అవసరాల దృష్ట్యా భవిష్యత్తు టెక్నాలజీలపై విద్యార్థులకు పరిజ్ఞానం కల్పించడమే మా లక్ష్యమన్నారు. దీనిలో భాగంగా, పరిశ్రమ భాగస్వాములతో మా అనుసంధానాన్ని మరింత బలపరుస్తున్నామన్నారు. తద్వారా అకడమిక్ లెర్నింగ్ అవసరాలకు అనుగుణంగా ఉండేలా చూస్తున్నామన్నారు. ఈ కేంద్రం ద్వారా విద్యార్థుల విద్యా అనుభవాన్ని మెరుగుపరచటం మాత్రమే కాకుండా, భారతదేశం గ్లోబల్ టెక్నాలజీ లీడర్‌గా ఎదగడంలోనూ దేశంలోని నైపుణ్యాన్ని బలోపేతం చేయడంలోనూ మా వంతు పాత్ర పోషించగలుగుతున్నామని పేర్కొన్నారు. ఈ కేంద్రం పరిశ్రమ అవసరాలను అనుగుణంగా రూపొందించిన ఇంటర్న్‌షిప్ ఆధారిత నైపుణ్య కార్యక్రమాలు అందిస్తూ.. చివరి సంవత్సరం చదువుతున్న ఇంజినీరింగ్ విద్యార్థులకు కూడా శిక్షణను విస్తరించనుందని తెలిపారు. ఈ సందర్భంగా బజాజ్ ఆటో లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ సుధాకర్ గుడిపాటి మాట్లాడుతూ తెలంగాణలో మా మొదటి ఎంఓయూ మహీంద్రా విశ్వవిద్యాలయంతో కుదుర్చుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఆధునిక సౌకర్యాలతో కూడిన ఈ కేంద్రం ఇండస్ట్రీ 4.0 స్మార్ట్ మాన్యుఫాక్చరింగ్, ఫర్మ్‌వేర్ డెవలప్‌మెంట్ పై ప్రధానంగా దృష్టి పెడుతుందన్నారు. పరిశ్రమ ఆధారిత పాఠ్యాంశాలను బీటెక్ కోర్సుల్లో భాగస్వామ్యం చేయడం ద్వారా విద్యార్థులు పట్టభద్రులయ్యాక ప్రత్యక్షంగా పరిశ్రమకు సిద్ధంగా ఉంటారన్నారు. కోర్ ఇంజినీరింగ్ రంగాల్లో ఉద్యోగాలు పొందగలిగే సామర్థ్యాన్ని పెంపొందించుకోగలుగుతారని తెలిపారు.

# మాదాపూర్ డివిజన్ శ్రీబాగ్ కాలనీలో ఎమ్మెల్యే గాంధీ పాదయాత్ర

### సమస్యల పరిష్కారానికి హామీ





మాదాపూర్,మేజర్ న్యూస్ : ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు పాదయాత్ర చేపడుతున్నామని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. మాదాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీబాగ్ కాలనీలో నెలకొన్న పలు సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు కాలనీలో మంగళవారం జలమండలి అధికారులతో కలిసి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా శ్రీబాగ్ కాలనీ వాసులు మాట్లాడుతూ కాలనీలో నిత్యం డ్రైనేజి పొంగి పొర్లుతుంది అని , ఔట్ లెట్ సరిగ్గా లేక రోడ్లపై ప్రవహిస్తుందని , డ్రైనేజి సమస్య తీవ్రమైందని, ఔట్ లెట్ సమస్యను పరిష్కరించి డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరించాలని, సీసీ రోడ్డు వేయాలని, మంచి నీటి వ్యవస్థ ను మెరుగుపరచాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు కాలనీ లో నెలకొన్న డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరిస్తామని, డ్రైనేజి సమస్య కు శాశ్వత పరిష్కారం చూపుతామని, మ్యాన్ హెూల్ నుండి మ్యాన్ హెూల్ వరకు పూడిక తీసి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అన్నారు. ఔట్ లెట్ సమస్య ను త్వరితగతిన పరిష్కరించాలని జలమండలి అధికారులకు సూచించారు. అవసరమున్న చోట మ్యాన్ హెూల్స్ పునరుద్ధరించాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన, డ్రైనేజి, రోడ్ల సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని, త్వరలోనే సీసీ రోడ్డు ఏర్పాటు చేస్తామని, కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు డీజీఎం శరత్ రెడ్డి, నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, మోహన్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాద బాధితులకు కాంగ్రెస్ నేతల పరామర్శ



చార్మినార్, మేజర్ న్యూస్: పాతబస్తీలోని గోమతి ఎలక్ట్రానిక్ షోరూంలో జరిగిన అగ్నిప్రమాద బాధితులను కాంగ్రెస్ నేతలు పరామర్శించారు. గత సోమవారంరాత్రి ఈ అగ్ని ప్రమాదం జరిగింది. ఇదిలావుంటే మంగళవారంనాడు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ప్రమాద బాధితునుల తెలంగాణ బీసీ కమిషన్ ఛైర్మన్ జి.నిరంజన్, బహదూర్ పురా కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ పులిపాటి రాజేశ్ కుమార్ పరామర్శించారు. బాధిత ఆరోగ్య పరిస్థితి గురించి వారు వైద్యులను అడిగి తెలుసుకొన్నారు. బాధితులు త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు.

# మల్కాజిగిరి అభివృద్ధికి నిధులు కేటాయించాలి : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

### జీహెచ్ఎంసీ కౌన్సిల్ సమావేశంలో గళం విప్పిన ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి నియోజకవర్గం పరిధిలో అత్యవసరంగా చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు తక్షణమే నిధులు విడుదల చేయాలని స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం నిర్వహిం చిన జీహెచ్ఎంసీ కౌన్సిల్ సర్వసభ్య సమావేశానికి హజరైన ఎమ్మెల్యే, మల్కాజిగిరి నియోజకవర్గ సమస్యలపై గళం విప్పారు. నియోజకవర్గం అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలను ఆయన అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లా రు. వినాయక్‌నగర్ డివిజన్‌లోని జె.కె. కాలనీలో బాక్స్ డ్రైనేజీ నిర్మాణానికి ఆమోదం తెలపాలని కోరారు. జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ (ఐఏఎస్) ను కలిసి ఆయన వినతిపత్రాన్ని సమర్పిం చారు. అనంతరం జీహెచ్ఎంసీ కార్యాల యం వద్ద సహచర ఎమ్మెల్యేలతో కలిసి నిరసన గళం విప్పారు. హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న పారిశ్రామి కవాడలకు చెందిన భూములను అమ్మకానికి పెట్టిన హెచ్ ఐఎల్ టీపీ పాలసీని వెంటనే రద్దు చేయాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు. రూ 5 లక్షల కోట్ల విలువైన 9,292 ఎకరాల ప్రభుత్వ భూములను అమ్మేస్తూ దేశ చరిత్ర లోనే అతిపెద్ద భూస్కామ్‌కు తెరలేపిన రేవంత్ రెడ్డి సర్కార్ నియంతృత్వ విధానాలను ఆయన తప్పుట్టారు. ప్రజల ఆస్తులను మాఫియాలు కొట్టేస్తున్నా ప్రభుత్వం పట్టించుకో వడం లేదని, ప్రభుత్వం ఇలాగే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే బీఆర్ ఎస్ ఎమ్మెల్యేలు, కార్పోరేటర్ లు ఉపేక్షించబోరని హెచ్చరిం చారు. ఈ అన్యాయాన్ని తాము అడుగడుగునా అడ్డుకుంటా మని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి హెచ్చరించారు. ఈ నిరస న కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు పాల్గొన్నారు

# మధురానగర్‌లో విద్యుత్ అధికారుల పర్యటన

### కాలనీ నేతల విన్నపం మేరకు సమస్యల పరిశీలన



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: డివిజన్ పరిధిలోని మధురానగర్ కాలనీలో మంగళవారం విద్యుత్ శాఖ అధికారులు పర్యటించారు. కాలనీ సంక్షేమ సమితి నేతల విన్నపం మేరకు కాలనీలో నెలకొన్న 11 కేవీ లైను విద్యుత్ సమస్యలను పరిశీలించారు. 11 కేవీ విద్యుత్ ఎస్ఈ కరుణాకర్ బాబు, డీఈ బాలకృష్ణ, ఏడీఈ హనుమంతరావు, ఏఈ తిరుపతిరావు తదితరులు తమ సిబ్బందితో కలిసి పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా కాలనీ సంక్షేమ సమితి ప్రధాన కార్యదర్శి కోడే సాంబశివరావు, సభ్యులు సాయి కుమార్, మాజీ ఉపాధ్యక్షులు సత్యనారాయణ రాజు తదితరులు అధికారుల వెంట ఉండి విద్యుత్ ఇక్కట్లు ఏర్పడుతున్న ప్రాంతాలను వారి దృష్టికి తీసుకువచ్చారు. జి-బ్లాకులో కలిసి ఎఫ్-బ్లాకులో ఎఫ్-56 నుండి ఎఫ్-62 వరకు మధ్యలో కరెంటు స్థంబము లేనందున తరచూ లైన్లు కలిసిపోయి విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతోందని వివరించారు. ఆ ఇండ్ల మధ్యలో కొత్త విద్యుత్ స్థంబము వేసి బంచ్ కేబుల్ వేయాలని కోరారు. అదేవిధంగా యూసుఫ్‌గూడ ఫీడర్ వల్ల తరచూ జీ,ఎఫ్, ఈ బ్లాకులలో తరచూ పవర్ కట్ అవుతోందని, ఈ సమస్యను వీలైనంత త్వరలో పరిష్కరించాలని విన్నవించారు. దీంతోపాటు మధురానగర్ కాలనీకి అదనంగా 3 ట్రాన్స్‌ఫార్మర్లను మంజూరు చేయాలని ఎస్ఈ కరుణాకర్ బాబును కోరారు. దీంతో ఎస్ఈ కరుణాకర్ బాబు పై మూడు అంశాలపై స్పందిస్తూ ఏఈ తిరుపతిరావుకు వీటిని పరిగణలోకి తీసుకుని సమస్యలు పరిష్కారమయ్యేలా చూడాలని ఆదేశించారు.

# ప్రతి డివిజన్‌కు రూ.2 కోట్ల అభివృద్ధి నిధులు

- ఒక్కో డివిజన్‌కు రూ.కోటి కార్పొరేటర్ కోటాలో.. మరో కోటి ఇన్‌చార్జ్ మంత్రి సిఫార్సుతో కేటాయింపు
- తార్నాకను మోడల్ డివిజన్‌గా తీర్చిదిద్దుతాం
- డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి
- సిఎం రేవంత్ రెడ్డి సహకారంతోనే నిధుల మంజూరు సాధ్యమైందని వెల్లడి



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): గ్రేటర్ హైదరాబాద్ నగర సమగ్రాభివృద్ధి లక్ష్యంగా జిహెచ్ఎంసి పాలకమండలి కీలక నిర్ణయం తీసుకుంది. మంగళవారం జరిగిన జిహెచ్ఎంసి సర్వసభ్య సమావేశంలో గ్రేటర్ పరిధిలోని మొత్తం 150 డివిజన్లకు గాను, ఒక్కో డివిజన్‌కు రూ.2 కోట్ల చొప్పున బడ్జెట్ కేటాయించే ప్రతిపాదనకు ఆమోదం లభించింది. **నిధుల కేటాయింపు ఇలా:** ఈ బడ్జెట్ వినియోగంపై జిహెచ్ఎంసి స్పష్టమైన విధివిధానాలను వెల్లడించింది. ౦ రూ. 1 కోటి: కార్పొరేటర్లు తమ డివిజన్ అవసరాలకు అనుగుణంగా ప్రత్యక్షంగా ప్రతిపాదించే పనులకు. ౦ రూ. 1 కోటి: జిల్లా ఇన్‌చార్జ్ మంత్రితో సమన్వయం చేసుకుంటూ కార్పొరేటర్లు ప్రతిపాదించే అభివృద్ధి పనులకు. ఈ నిధులను ప్రధానంగా రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాలు, వర్షపు నీటి కాల్వల నిర్మాణం, పార్కులు, కమ్యూనిటీ హాల్స్ మరియు ఇతర ప్రజోపయోగ పనులకు వెచ్చించనున్నారు. తార్నాక డివిజన్ ను మోడల్ డివిజన్ గా మారనుంది ఈ నిర్ణయంపై జిహెచ్ఎంసి డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఆమె మాట్లాడుతూ.. నగరంలోని ప్రతి డివిజన్ అభివృద్ధికి, ప్రజా సమస్యల తక్షణ పరిష్కారానికి ఈ నిధులు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. ఈ నిధులను పూర్తి పారదర్శకతతో వినియోగిస్తామని ఆమె స్పష్టం చేశారు. ముఖ్యంగా తన సొంత డివిజన్ అయిన తార్నాకను అన్ని వసతులతో కూడిన 'మోడల్ డివిజన్'గా తీర్చిదిద్దేందుకు ఈ బడ్జెట్ ఉపయోగపడుతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నగర అభివృద్ధికి కట్టుబడి ఉందని, ఆయన చొరవతోనే ఈ నిధులు మంజూరయ్యాయని డిప్యూటీ మేయర్ అన్నారు.

సూర్య
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఉప్పల్, నాచారం, మల్లాపూర్, కాప్రా
ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్ : నాగభూషణం, హెచ్ఆర్
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# ఒకటే గమ్యం - కేర్ బంజారా

**చికిత్స, ఆశ, ఖచ్చితత్వం కలిసిన రోజు: ముగ్గురు మహిళలు, మూడు దేశాల ప్రతినిధులు**

**సింగపూర్, దుబాయ్, భారత్ రోగులకు ఒకే రోజులో మూడు సంక్లిష్టమైన రోబోటిక్ గైనకాలజీ శస్త్రచికిత్సలు చేసిన కేర్ బంజారా**



హైదరాబాద్, మేజర్ న్యూస్: బంజారా హిల్స్‌లోని కేర్ హాస్పిటల్స్‌లోలి మహిళల ఆరోగ్య రంగంలో ఒక ముఖ్యమైన మైలురాయి నమోదైంది. సీనియర్ వైద్యుల మాటల్లో, ఈ రోజు లి"మహిళల ఆరోగ్యానికి ఎంతో అర్థవంతమైన రోజు"లి గా నిలిచింది. ఆసుపత్రి వైద్య బృందం ఒకే రోజులో లిమూడు సంక్లిష్టమైన రోబోటిక్ గైనకాలజికల్ శస్త్రచికిత్సలనులి విజయవంతంగా నిర్వహించింది. సింగపూర్, దుబాయ్ మరియు భారతదేశం నుండి వచ్చిన ముగ్గురు మహిళలు ఈ ఆధునిక వైద్య సేవల ద్వారా చికిత్స పొందారు. ఒకే రోజున మూడు మహిళల కేసులు వరుసగా ఒకే ఆసుపత్రిలో నమోదయ్యాయి. ఈ యాదృచ్ఛికం భారతీయ ఆరోగ్య సేవలపై ప్రపంచవ్యాప్తంగా మహిళలు చూపుతున్న నమ్మకాన్ని మరోసారి స్పష్టంగా చూపిందని ఆసుపత్రి నాయకత్వం పేర్కొంది. ఈ శస్త్రచికిత్సలన్నింటినీ లిపద్మశ్రీ అవార్డు గ్రహీత, అంతర్జాతీయ ఖ్యాతి గన్న రోబోటిక్ సర్జన్ డాక్టర్ మంజుల అనగానిలి నేతృత్వంలో నిర్వహించారు. ఒకే శస్త్రచికిత్సలో అత్యధిక ఫైబ్రాయిడ్‌లను తొలగించి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించిన వైద్య నైపుణ్యం ఆమె ప్రత్యేకతగా నిలిచింది. మొదటి పేషేంట్, సింగపూర్‌కు చెందిన 40 ఏళ్ల మహిళ సబ్‌ముకోసల్ ఫైబ్రాయిడ్‌తో (గర్భాశయం లోపలి గదిలోకి ఎదిగే మాంసకండ పెరుగుదల) పాటు ఏర్పడ్డ దట్టమైన అతుకుల కారణంగా దీర్ఘకాలంగా అసాధారణ గర్భాశయ రక్తస్రావంతో బాధపడుతోంది. సమస్య తీవ్రత పెరగడంతో ఆమె రోబోటిక్ హిస్టరెక్టమీ, బైలేటరల్ సాల్పింగెక్టమీ మరియు అథెసియోలిసిస్ శస్త్రచికిత్సలు చేయించుకుంది. ఈ సమగ్ర శస్త్రచికిత్సలతో రోగికి ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న ఉపశమనం లభించడంతో పాటు, శరీర నిర్మాణం కూడా విజయవంతంగా పునరుద్ధరించబడింది. రెండవ పేషేంట్, పోస్ట్-మెనోపాజ్ తర్వాత ఏర్పడే ఎండోమెట్రియల్ హైపర్‌ప్లాసియాతో బాధపడుతున్న దుబాయ్‌కు చెందిన 50 ఏళ్ల మహిళకు కేర్ వైద్యులు అధునాతన చికిత్స అందించారు. ప్రారంభ దశలో చేసిన డి%ఉ%సి, ఫ్రోజెన్ సెక్షన్ బయాప్సీ ఫలితాల ఆధారంగా, వైద్య బృందం రోబోటిక్ హిస్టరెక్టమీతో పాటు బైలేటరల్ సాల్పింగో%-%ఓఫోరెక్టమీ (రెండు వైపులా ఫాలోపియన్ ట్యూబులు మరియు అండాశయాలను శస్త్రచికిత్స ద్వారా తొలగించే ప్రక్రియ) చేశారు. ఈ ప్రొసీజర్ ద్వారా కాన్సర్ భద్రతను కాపాడుతూ, అత్యల్ప ఇన్వాసివ్ పద్ధతిలో శస్త్రచికిత్సను ఖచ్చితంగా పూర్తి చేయగలిగారని వైద్యులు తెలిపారు. మూడో కేసులో భారతదేశానికి (హైదరాబాద్) చెందిన 37 ఏళ్ల మహిళకు తీవ్రమైన కడుపు నొప్పి వచ్చింది. పెద్ద అండాశయ రక్తస్రావం తిత్తి, రెండు వైపులా హైడ్రోసాల్పింగెస్, అంతేకాక మునుపటి ఉదర శస్త్రచికిత్స వల్ల ఏర్పడ్డ దట్టమైన అతుకులు ఆమెను తీవ్రంగా బాధించాయి. ఈ పరిస్థితుల్లో, ఆమెపై వైద్యులు అత్యంత క్లిష్టమైన, పలుదశల్లో జరిగే రోబోటిక్ శస్త్రచికిత్స చేశారు. ఇందులో గర్భాశయ శస్త్రచికిత్స, ఖచ్చితంగా అతుకులు తొలగించడం (అథేషియోలిసిస్), శరీర నిర్మాణాన్ని తిరిగి సరిచేయడం, అండాశయ సిస్టును తొలగించడం, అలాగే రెండు ఫలోపియన్ ట్యూబ్స్‌ను తొలగించడం (ద్విపార్శ్వ సాల్పింగెక్టమీ) వంటి దశలు ఉన్నాయి. ఆ రోజు నిర్వహించిన శస్త్రచికిత్సల్లో ఇది అత్యంత సాంకేతిక నైపుణ్యం అవసరమైన ఆపరేషన్లలో ఒకటిగా నిలిచింది. ఈ సందర్భంగా, కేర్ వాత్సల్య ఉమెన్ %ఉ% చైల్డ్ ఇన్స్టిట్యూట్ క్లినికల్ డైరెక్టర్, విభాగాధిపతి మరియు పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ మంజుల అనగాని మాట్లాడుతూ, "స్త్రీలలో కనిపించే సంక్లిష్టమైన జననేంద్రియ వ్యాధులను రోబోటిక్ సర్జరీ ద్వారా మరింత ఖచ్చితంగా, అతి తక్కువ గాయంతో చికిత్స చేయగలుగుతున్నాం. నిన్న చేసిన శస్త్రచికిత్సలలో కేసుల క్లిష్టత మాత్రమే కాకుండా, ప్రపంచంలోని పలు దేశాల నుండి వచ్చిన మహిళలు కేర్ బంజారాపై చూపిన నమ్మకమే ప్రత్యేకంగా నిలిచింది. వారి కథలు, వారి ప్రయాణాలు మహిళల ఆరోగ్యాన్ని అభివృద్ధి చేయడం మా నిబద్ధత ఎందుకు అయ్యిందో మరోసారి గుర్తు చేస్తాయి" అని తెలిపారు. ఆసుపత్రి నాయకత్వం ఈ మైలురాయికి ఉన్న ప్రతీకాత్మక ప్రాధాన్యాన్ని స్పష్టం చేసింది. ఈ సందర్భంగా కేర్ హాస్పిటల్స్ జోనల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ బిజూ ఎస్. నాయర్ మాట్లాడుతూ, "మా రోబోటిక్స్ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లడంలో డాక్టర్ మంజుల గారి అచంచల నిబద్ధతకు కృతజ్ఞతలు. ఇలాంటి మైలురాయిలు కేర్ బంజారా సామర్థ్యం ఎంతగా పెరుగుతోందో, ప్రపంచవ్యాప్తంగా రోగులు మాపై ఉంచుతున్న నమ్మకానికి ఇది నిదర్శనం," అని పేర్కొన్నారు. ఈ శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తవడం కేవలం క్లినికల్ ఫలితాలకే పరిమితం కాలేదని కేర్ బంజారా ఆసుపత్రి పేర్కొంది. రోబోటిక్స్ కార్యక్రమాన్ని మరింత బలోపేతం చేసే దిశగా ఇది ముఖ్యమైన ముందడుగని, ప్రత్యేకంగా మహిళల ఆరోగ్య సేవల్లో తమ ప్రతిష్టను ప్రపంచవ్యాప్తంగా విస్తరించుకునే సందర్భంలో ఈ విజయం గర్వకారణంగా నిలిచిందని ఆసుపత్రి ప్రతినిధులు తెలిపారు.

## పడాల వారి పెళ్లి వేడుకలో నూతన వధూవరులను ఆశీర్వదించిన మధుసూదనాచారి, జాజుల శ్రీనివాస్‌గౌడ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః నాగోల్‌లోని అనంతుల ధర్మారెడ్డి గార్డెన్స్‌లో జరిగిన పడాల వారి వివాహ వేడుకల్లో తెలంగాణ తొలి స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి, బిసి కుల సంఘాల జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్‌లు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. వేడుకలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ భవన ట్రస్ట్ కమిటీ చైర్మన్ లాల్‌కోట వెంకటచారి, బిసి కుల సంఘాల జెఎసి చైర్మన్ కుందారం గణేష్‌చారి, అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాథం, ప్రధాన కార్యదర్శి సంకోజు లింగాచారి, ఉపాధ్యక్షులు దాసోజు లక్ష్మణ్, కోశాధికారి అవాంఛ మురళీధర్‌చారి, ముఖ్య సలహాదారులు కనపర్తి లక్ష్మణాచారి, పడాల బ్రహ్మచారి, అనంతోజు బ్రహ్మచారి, శంకరాచారి, కొల్లోజు సురేష్‌చారి, కౌలె అభిషేక్, కాసుల కుమార్‌చారి, ఉపాధ్యక్షురాలు ఇంద్రాల అశ్విని, రాష్ట్ర కార్యదర్శి బోనాల ఇందిర, అధికార ప్రతినిధి పడాల సతీష్‌చారి, వెంకటేష్‌చారి తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా 26న ఇందిరా పార్క్ వద్ద ధర్నా

**● కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలన్న సిఐటియు నాయకులు ● ఆటోనగర్ టిసిఐ ముందు కార్మికుల నిరసన**




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వ్యతిరేకిస్తు టిసిఐ ముందు మంగళవారం కార్మికులు తన నిరసనను వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా సిఐటియు మాజీ ఉపాధ్యక్షులు కీసరి నర్సిరెడ్డి, జిల్లా కమిటి సభ్యులు చింతపల్లి కృష్ణయ్యలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ వలన కార్మికులకి 12 గంటల పని విధానం అమల్లోకి వస్తుందన్నారు. కార్మిక వర్గం స్వాతంత్ర్యానికి ముందు సాధించుకున్న హక్కులను హరించే విధంగా ఈ లేబర్ కోడ్‌లు ఉన్నాయన్నారు. కార్మిక వర్గం అంతా ఒక్క తాటి మీదకు వచ్చి కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకించాలన్నారు. అందుకోసం ఈనెల 26వ తేదీన ఇందిరాపార్క్ వద్ద జరుగనున్న ధర్నా కార్యక్రమంలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని తమ నిరసన కార్యక్రమాన్ని చేపట్టాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిసిఐ అధ్యక్షుడు దయానంద్, కార్మికులు పాల్గొన్నారు.

## రౌండ్ టేబుల్



వచ్చే అసెంబ్లీల్ల సమావేశాల్లో విద్యాహక్కు చట్టం అమలు పర్చాలని కోరుతూ బహుజన ప్రజాశక్తి (తెలంగాణ) ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. రాష్ట్రకన్వీనర్ నల్ల లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఈ సమావేశం సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగింది. 6నుండి 14 సంవత్సరాల వయసుగల ఉచిత నిర్భంధ విద్య2009లో వచ్చిన విద్యాహక్కు చట్టం నేటికీ అమలు కాకపోవడం పై లక్ష్మణ్ ఆగ్రహం వ్యక్తం చేసారు. **-ముషీరాబాద్ ,మేజర్‌న్యూస్**

## ఆదర్శం!



అక్షర ,నరేశ్‌ల ఆదర్శ వివాహం ఎస్వీకేలో కేవీపీఎస్ -కులవివక్ష వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్‌నేతలు, అక్షర,నరేశ్‌లు బంధువర్గం పాల్గొన్నారు.

**-ముషీరాబాద్,మేజర్‌న్యూస్**




భాగ్యనగరం కాస్తా చెత్త నగరంగా తయారైందని ఆరోపిస్తూ మంగళవారం జీహెచ్ఎంసీ కౌన్సిల్ ముందు రోడ్డు ఊడ్చి నిరసన తెలిపిన మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్
**- మల్కాజిగిరి, మేజర్ న్యూస్**

## ఆధ్యాత్మికత పెంచుతున్న అయ్యప్ప మాల కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : అయ్యప్ప మాల ఆధ్యాత్మికతను పెంపొందిస్తుందని, ఆరోగ్య సూత్రాల మేళవింపే అయ్యప్పదీక్ష అని, మనసు శరీరాన్ని పవిత్రం చేసుకొని ఆధ్యాత్మిక చింతనతో తనను తాను మార్చుకునేందుకు 41 రోజుల దీక్ష ఉంటుందని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. మంగళవారం అమీర్పేట్ లోని ఎల్లారెడ్డి గూడ సాయి మణికంఠ నిలయంలో గౌంటి శ్రీనివాస యాదవ్ గురుస్వామి ఆధ్వర్యంలో 25వ మహాపడి పూజ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ తో కలిసి పాల్గొన్నారు. అనంతరం శ్రీ అయ్యప్ప స్వామివారికి, స్వాములు, భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు చేసి చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, భక్తులు, స్థానిక నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాలను కాపాడుకోవలసిన బాధ్యత మనందరిపైన ఉంది

## మాజీ డిప్యూటీ మేయర్ ధన్ రాజ్ యాదవ్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : సనాతన ధర్మనికి ఎన్నో సవాళ్లు ఎదురవుతున్న ప్రస్తుత పరిస్థితులలో దేవాలయాలను, పీఠాలను కాపాడుకోవలసిన బాధ్యత మనందరిపైన ఉన్నదని, అందుకోసం మనవంతు సమర్పణను ధన, వస్తు రూపంగా అందించాలని, అందరూ తరలి వచ్చి ఈ మహత్ కార్యంలో సహకరించవలసినదిగా మాజీ డిప్యూటీ మేయర్ ధన్ రాజ్ యాదవ్ కోరారు.మంగళవారం నిజాంపేట మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని మధురా నగర్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న అష్ట లక్ష్మీ సమేత ఆలయ నిర్మాణం కోసం నిజాంపేటకు చెందిన ప్రణవీ ఇన్ఫ్రా దేవలప్పర్స్ ఎండి ఎం నాగ మురళి కృష్ణ ఆలయ గర్భగుడి నిర్మాణం, ఆలయ శిఖర నిర్మాణం కోసం 3 లక్షల రూపాయలు ఆలయ కమిటీ సభ్యులకు అందజేశాడు. ఈ కార్యక్రమంలో నిజాంపేట మున్సిపల్ కార్పోరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధన్ రాజ్ యాదవ్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జంట నగరాలలో అష్టలక్ష్మీ సమేత ఆలయాలు అరుదుగా ఉన్నాయన్నారు. మధురా నగర్ కాలనీలో అష్ట లక్ష్మీ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించడం అభినందనీయమని, దాతల సహకారంతో నూతనంగా నిర్మిస్తున్న ఆలయ నిర్మాణం చివరి దశకు చేరుకుందని అన్నారు. దాతలు ముందుకు వచ్చి వస్తురూపేనా, ధన రూపేణా సహకరించి ఆలయ నిర్మాణానికి తమ వంతుగా సహకరించాలన్నారు. ఆలయ గర్భగుడి నిర్మాణం, ఆలయ శిఖర నిర్మాణానికి ముందుకు వచ్చి 3 లక్షల రూపాయలు విరాళంగా అందజేసిన ఎం.నాగ మురళి కృష్ణను ఆయన అభినందించారు. ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి ఆలయ నిర్మాణంలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఆలయ నిర్మాణంలో తన వంతు సహకారం అందిస్తానాని, ఆలయ నిర్మాణం పూర్తి చేయడానికి ఒక ప్రణాళికా బద్దంగా ముందుకు వెళ్లాలని ఆలయ కమిటీ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు జి.విష్ణువర్ధన్ రావు, పి.రాంబాబు,సి హెచ్.లింగయ్య, చలసాని హేమంత్ రావు, ఆర్.ఏ.మద్దయ్య, హన్మంత్ రావు, రామ లక్ష్మారెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు మారుతి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## రెజ్లింగ్ పోటీలో బంగారు పతకాన్ని సాధించిన ఎం.చరణ్‌ను అభినందించిన జిల్లా కలెక్టర్ పర్సనల్ సెక్రెటరి జి. వెంకట్రామ్‌రెడ్డి

అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః రెడ్‌హిల్స్‌లోని బల్దియా స్పోర్ట్స్ గ్రౌండ్స్‌లో ఆదివారం చివరి రోజున జరిగిన 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర స్థాయిఅండర్‌-17 పోటీల్లో జియాగూడకు చెందిన మల్తూంకార్ నాగేష్ పోతరాజు గురుస్వామి కుమారుడు,ముస్తయిద్‌పురా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతిలో చదువుతున్న మల్తూంకార్ చరణ్ బంగారు పతకాన్ని సాధించారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ పర్సనల్ సెక్రెటరి జి. వెంకట్రామ్‌రెడ్డి ప్రత్యేకంగా రెజ్లింగ్‌లో బంగారు పతకాన్ని సాధించి,నేషనల్‌కు ఏన్నిక అయిన ఎం.చరణ్‌ను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం వెంకట్రామ్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోకూడ తమ సత్తాను చాటిచెప్పి,ప్రభుత్వ పాఠశాలల పేరు,ప్రతిష్టలను నిలపడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ



సందర్భంగా ఎం. చరణ్ తండ్రి నాగేష్ పోతరాజు ప్రత్యేకంగా జిల్లా కలెక్టర్ పర్సనల్ సెక్రెటరి జి. వెంకట్రామ్‌రెడ్డిని శాలువాకప్పి ఘనంగా సత్కరించారు.

## శ్రీభగవాన్ మహావీర్ ఆడిటోరియంలో ఘనంగా ప్రారంభం అయిన ప్రపంచ వారసత్వ వారోత్సవాల సంబరాలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః వారసత్వ శాఖ సంచాలకులు ప్రొ.అర్జున్‌రావు కుతాడి ఆధ్వర్యంలో ప్రపంచ ప్రపంచ వారసత్వ వారోత్సవాలు నవంబరు,19నుంచి 25వ తేదివరకు తెలంగాణ రాష్ట్ర మ్యూజియంలోగల శ్రీ భగవాన్ మహావీర్ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. వారోత్సవాల ముగింపును పురస్కరించుకుని "మైల్ స్టోన్స్ ఇన్ తెలంగాణ హిస్టరీ అండ్ హెరిటేజ్" అనే అంశంపై డా. నాగిరెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ద్వారా క్లుప్తంగా విద్యార్థిని,విద్యార్థులకు వివరించడం జరిగింది. వారసత్వ శాఖ సంచాలకులు ప్రొ. అర్జున్‌రావు మాట్లాడుతూ వారసత్వ సంపదను కాపాడుకోవల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందని ఆయన చెప్పారు. ప్రపంచ వారోత్సవాల్లో భాగంగా నాంపల్లి పబ్లిక్ గార్డెన్‌లోని తెలంగాణ స్టేట్ మ్యూజియంలో విద్యార్థిని,విద్యార్థులకు క్విజ్ కాంపిటీషన్,వ్యాస రచన పోటీలు,పెయింటింగ్,వార సత్వ శాఖ సిబ్బందికిక క్రీడా పోటీలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సంచాలకులు డా. డా. పి. నాగరాజు,డా. డి. రాములు నాయక్,ఎన్.నర్సింగ్‌రావు, దక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ ఛైర్మన్ వేదకుమార్,,అనురాధరెడ్డి, ఇంటెక్ హైదరాబాద్ చాప్టర్ కో- కన్వీనర్,తెలంగాణ స్టేట్ మ్యూజియం అసిస్టెంట్ డైరెక్టర్ మల్లు,గంగాదేవి,అమరజ్యోతి,అక్స్‌ఫర్డ్ స్కూల్,ఉస్మానియా యూనివర్సిటీ,శ్రీపొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ,పర్యాటక విభాగం,ప్రభుత్వ సిటీ కాలేజీ విద్యార్థిని,విద్యార్థులు,వారసత్వ శాఖ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అత్యంత అరుదైన 'బాబుల్-హెడ్ డాల్ సిండ్రోమ్'తో బాధపడుతున్న 2ఏళ్ల చిన్నారికి మెడికవర్ హాస్పిటల్స్ సికింద్రాబాద్‌లో విజయవంతమైన చికిత్స

### క్లిష్టమైన కాంప్లెక్స్ హైడ్రోసెఫలస్‌కు న్యూరో-ఎండోస్కోపిక్ సర్జరీతో నూతన జీవం

సికింద్రాబాద్ మేజర్ న్యూస్:మెడికవర్ హాస్పిటల్స్ సికింద్రాబాద్‌లో అత్యంత క్లిష్టమైన న్యూరోలాజికల్ పరిస్థితి అయిన కాంప్లెక్స్ (మల్టిలోక్యులేటెడ్) హైడ్రోసెఫలస్ కారణంగా అరుదుగా కనిపించే 'బాబుల్-హెడ్ డాల్ సిండ్రోమ్' తో బాధపడుతున్న 2ఏళ్ల చిన్నారికి విజయవంతమైన శస్త్రచికిత్స నిర్వహించి ఆరోగ్యవంతం చేశారు. ఈ కేసు ప్రాంతంలో అత్యాధునిక శిశు న్యూరోసర్జరీలో మెడికవర్ నైపుణ్యాన్ని మరోసారి నిరూపించింది.హైడ్రోసెఫలస్ సాధారణంగా "మెదడులో ద్రవం పేరుకుపోవడం"గా గుర్తింపు పొందినప్పటికీ, కాంప్లెక్స్ హైడ్రోసెఫలస్ అత్యంత క్లిష్టమైన రకం. ఇందులో మెదడులోని ద్రవం అనేక విడిపోయిన గదుల్లో చిక్కుకుపోయి తీవ్రమైన ఒత్తిడి, అభివృద్ధిలో ఆలస్యం, మరియు శస్త్రచికిత్సకు పెద్ద సవాళ్లు ఏర్పడతాయి.చిన్నారి నిరంతరంగా 'నో-నో'లా తల ఊపడం వల్ల కుటుంబ సభ్యులు ఆందోళన చెందగా, పలు కేంద్రాల్లో ఇది సాధారణ అలవాటుగా భావించబడింది. మెడికవర్‌లో చేసిన శాస్త్రీయ పరిశీలనలో ఇది బాబుల్-హెడ్ డాల్ సిండ్రోమ్ యొక్క స్పష్టమైన లక్షణమని గుర్తించి, మల్టిలోక్యులేటెడ్ హైడ్రోసెఫలస్‌గా నిర్ధారించారు.మెడికవర్ న్యూరోసర్జరీ బృందం న్యూరో-నావిగేషన్‌తో కూడిన అధునాతన న్యూరో-ఎండోస్కోపీ ద్వారా మెదడులోని లోతైన విభాగాలను ఖచ్చితంగా చేరుకుని విడిపోయిన లోక్యులేషన్‌లను తొలగించి, ద్రవ ప్రవాహాన్ని ఒకే గది ద్వారా జరిగేలా పునర్‌నిర్మాణం చేసింది. దీర్ఘకాలిక నియంత్రణ కొరకు ప్రోగ్రామబుల్ %వూ% షంట్ అమర్చారు."కాంప్లెక్స్ హైడ్రోసెఫలస్ చికిత్సలో జాగ్రత్తగా ప్రణాళిక, లోతైన న్యూరో అనాటమీ అవగాహన మరియు ఆధునిక సాంకేతికత వినియోగం అత్యంత కీలకం. ఈ కేసు, అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో కూడా ఖచ్చితత్వం ఉంటే అద్భుత ఫలితాలు సాధ్యమని నిరూపించింది," అన్నారుడా. రమేష్ శిఫుకొల్లి, సీనియర్ కన్సల్టెంట్ న్యూరోసర్జన్, మెడికవర్ హాస్పిటల్స్."పిల్లల న్యూరోసర్జరీలు అత్యున్నత స్థాయి సమన్వయం మరియు పర్యవేక్షణను కోరుకుంటాయి. మా అనస్తీషియా మరియు క్రిటికల్ కేర్ బృందాలు కలిసి పనిచేయడంతో చిన్నారికి సురక్షిత శస్త్రచికిత్స మరియు స్థిరమైన రికవరీ సాధ్యమైంది," అని డా. భవాని శంకర్ శ్రీనివాస్, చీఫ్ అనస్తీటిస్ట్ %డ% హెచ్ఓడీ, మెడికవర్ హాస్పిటల్స్ సికింద్రాబాద్ తెలిపారు.శస్త్రచికిత్స అనంతరం చిన్నారి అవగాహన, స్పందన, అభివృద్ధి దశల్లో గణనీయమైన పురోగతిని చూపుతోంది.ఈ విజయవంతమైన కేసు, అధునాతన శిశు న్యూరోసర్జరీలో మెడికవర్ హాస్పిటల్స్ సికింద్రాబాద్‌ను ప్రాంతంలో అగ్రగామిగా నిలిపింది.

# టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌ని కలిసిన కాంగ్రెస్ నాయకులు



దుండిగల్ మేజర్ న్యూస్ : ఎమ్మెల్సీ, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని మంగళవారం పలువురు కాంగ్రెస్ నాయకులు కలిశారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నూతన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమితులైన తోటకూర వజ్రేష్ యాదవ్, ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి, మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డిలు కలిసి పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి అందరి నాయకుల్ని కలుపుకొని పోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయాలని తెలిపారు. పార్టీని బూత్ స్థాయి నుంచి బలపర్చేందుకు కృషి చేయాలని, భవిష్యత్తులో మేడ్చల్ జిల్లాలో జరగబోయే ప్రతి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగిరేలా కార్యాచరణ తయారు చేసుకోవాలని నాయకులకు దిశా నిర్దేశం చేశారు.

## దున్నపోతుకు వినతిపత్రం సమర్పించిన కార్పొరేటర్ శ్రవణ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ ఆధ్వర్యంలో బీజేపీ కార్పొరేటర్ లు మంగళవారం జీహెచ్ఎంసీ కౌన్సిల్ సమావేశ ఆవరణలో దున్నపోతుకు వినతిపత్రం సమర్పించి వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రవణ్ మాట్లాడుతూ జీహెచ్ఎం సీ పరిధిలోని వివిధ డివిజన్ లలో రోడ్లు, డ్రైనేజీ తదితర ప్రజా సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆరోపించారు. ఆయా సమ స్యలను తాము అధికారుల దృష్టికి తీసుకుని వెళ్ళినా, నిధుల కేటాయింపులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి కారణంగా వాటిని పట్టించుకునే నాధుడే లేదని విమ ర్శించారు. గ్రేటర్ ప్రజల సమస్యలను పట్టిం చుకోక పోవడంతో దున్నపోతుకు వినతి పత్రం ఇచ్చి, తమ గోడు వెళ్ళబోసుకున్నా మని ఆయన తెలిపారు. ఇకనైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి, గ్రేటర్ అభివృద్ధికి సత్వర చర్యలు తీసుకోవాలని శ్రవణ్ కోరారు

## టెక్నికల్ కోర్స్ సర్టిఫికేట్ పరీక్షలకు దరఖాస్తుల స్వీకరణ-డి.ఈ.ఓ. ఆర్. రోహిణి.....



సిటీ బ్యూరో,మేజర్ న్యూస్ః టెక్నికల్ కోర్స్ సర్టిఫికేట్ పరీక్షలకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు హైదరాబాద్ జిల్లా విద్యాశాఖాధి కారిణి ఆర్. రోహిణి ఓ ప్రకటనలో తెలిపారు. డ్రాయింగ్,టైల రింగ్,ఏంబ్రా యిడరీలలో లోయర్,హాయ్యర్ గ్రేడ్ టెక్నికల్ సర్టిఫికేట్ కోర్సు పరీక్ష వచ్చే జనవరి,ఫిబ్రవరి,2026 నెలలో నిర్వహించబడుతుందని ఆమె పేర్కొన్నారు. లోయర్ గ్రేడ్ సర్టిఫికేట్‌కు 7వ తరగతి ఉత్తీర్ణులు తగిన అర్హులని,సంబంధిత ట్రేడ్‌లో లోయర్ గ్రేడ్ టెక్నికల్ సర్టిఫికేట్ కలిగిన వారు హాయ్యర్ గ్రేడ్ పరీక్షకు తగిన అర్హులని ఆమె తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు పూర్తి వివరాలకు తమ వెబ్‌సైట్‌ను సంప్రదించాలని డి.ఈ.ఓ. ఆర్. రోహిణి జారీ చేసిన ప్రకటనలో కోరారు.

### మూలే బ్యాంక్ ఖాతాల పేరుతో అమాయకులను మోసగించిన ఘరానా గ్యాంగ్‌ను

# అరెస్టు చేసిన సైబర్ క్రైమ్ –ఈస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు

### అమాయకుల నుంచి రూ.24కోట్లను దండుకుని నిండా మోసగించిన ఘరానా గ్యాంగ్ ముఠా



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః అమాయకులకు చెందిన వివిధ బ్యాంకు ఖాతాలనుంచి మూలే బ్యాంక్ ఖాతాల పేరిట నిండా మోసగించిన 8మంది ఘరానా ముఠాను నగర సైబర్ క్రైమ్ పోలీసులు,ఈస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులుకల్సి ఎంతో చాకచక్యంతో ఘరానా మోసగాళ్ళ ముఠాను అరెస్టు చేయడం జరిగిందని నగర అదనపు కమీషనర్ ఎం.శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం టాస్క్‌ఫోర్స్ అదనపు డి.సి.పి. అందె శ్రీనివాసరావుతోకల్సి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఘరానా ముఠాకు సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించారు. అమాయకులను నిండా మోసగించిన వారిలో నిందితులు పూజారి జగదీష్ (312),గురుదాస్ సునీల్‌కుమార్ (40),గుంటి మనీదీప్ (27),పార్‌పల్లి నిఖిల్ (29), బొల్లు బాలు (21),బత్తుల పవన్ (24),పోలాస్ ప్రవీణ్ (29),బిలావత్ బాలాజీ నాయక్ (27)లు ఓ గ్యాంగ్‌గా ఏర్పడి,అమాయకులకు ఆశలు చూపించి,మూలే బ్యాంక్ ఖాతాల పేరిట,అమాయకులకు సంబంధించిన వివిధ బ్యాంకు ఖాతాలనుంచి అక్రమంగా డబ్బులు దండుకుని వారిని నిండా మోసగించిన ఈ ఘరానా ముఠాకు సంబంధించి, తమ పోలీసులకు విశ్వాసనీయమైన సమాచారం లభించడంతో, వారిమీద నిఘా ఉంచి తమ పోలీసులు అరెస్టు చేసి,వారివద్దనుంచి సిమ్ కార్డులు,బ్యాంకు ఖాతాల పాస్‌బుక్కులు,చెక్కు బుక్కులు,మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు అదనపు కమీషనర్ తెలిపారు. టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ యు. చంద్రశేఖర్, పి. నాగరాజు,ఎం. ఆనంత చారి,ఎస్.కరుణాకర్‌రెడ్డితోపాటు టీమ్ పోలీసులు పాల్గొన్నారు.

## పలుచోట్ల మంచినీటి సరఫరాలో పాక్షిక అంతరాయం

హైదరాబాద్ మెజార్ న్యూస్ (సిటీ ప్రతినిధి) : హైదరాబాద్ మహానగరానికి మంచినీటి సరఫరా చేస్తున్న కృష్ణా ఫేజ్-1,2 %డ% 3 పంపింగ్ స్టేషన్లకు నిరంతరాయంగా విద్యుత్ ను సరఫరా చేసే బల్క్ ఫీడర్ల దెబ్బతిన్న కరెంట్ ట్రాన్స్ఫార్మర్ (%జు%)ల స్థానంలో కొత్తవి అమర్చుటకు నాసర్లపల్లి జలమండలి పంపింగ్ స్టేషన్ల వద్ద ఉన్న 132 కెవి సబ్ స్టేషన్లకు తేదీ: 26.11.2025, బుధవారం రోజున ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు, 6 గంటల పాటు టీజీట్రాన్స్ కో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది.
కావున తేదీ: 26.11.2025, బుధవారం రోజున జలమండలి సరఫరా చేసే కృష్ణా ఫేస్ -1,2 %డ% 3 లలో కింద పేర్కొన్న డివిజన్ ప్రాంతాల్లో నీటి సరఫరాలో పాక్షిక అంతరాయం ఏర్పడుతుంది.

**అంతరాయం ఏర్పడే ప్రాంతాలు:**

1. ఓ అండ్ ఏం డివిజన్ నం-1: చార్మినార్ 2. ఓ అండ్ ఏం డివిజన్ నం-2: వినయ్ నగర్ 3. ఓ అండ్ ఏం డివిజన్ నం-3: బొజగుట్ట 4. ఓ అండ్ ఏం డివిజన్ నం-4: రెడ్ హిల్స్ 5. ఓ అండ్ ఏం డివిజన్ నం-5: నారాయణ గూడ 6. ఓ అండ్ ఏం డివిజన్ నం-6: ఎస్ ఆర్ నగర్ 7. ఓ అండ్ ఏం డివిజన్ నం-7: మారేడ్ పల్లి 8. ఓ అండ్ ఏం డివిజన్ నం-8: రియాసత్ నగర్ 9. ఓ అండ్ ఏం డివిజన్ నం-9: కూకట్ పల్లి 10. ఓ అండ్ ఏం డివిజన్ నం-10: సాహెబ్ నగర్ 11. ఓ అండ్ ఏం డివిజన్ నం-11: హయత్ నగర్ 12. ఓ అండ్ ఏం డివిజన్ నం-13: సైనిక్ పురి 13. ఓ అండ్ ఏం డివిజన్ నం-14: ఉప్పల్ 14. ఓ అండ్ ఏం డివిజన్ నం-15: హఫీజ్ పేట్ 15. ఓ అండ్ ఏం డివిజన్ నం-16: రాజేంద్ర నగర్ 16. ఓ అండ్ ఏం డివిజన్ నం-18: మణికొండ 17. ఓ అండ్ ఏం డివిజన్ నం-19: బోడుప్పల్ 18. ఓ అండ్ ఏం డివిజన్ నం-20: మీర్ పేట్ డివిజన్ ప్రాంతాలు కాబట్టి నీటి సరఫరాలో అంతరాయం కలగనున్న ప్రాంతాల్లోని వినియోగదారులు నీటిని పొదుపుగా వాడుకోగలరని కోరడమైనది.

# మారుమూల గ్రామాల ప్రజలకు లయన్స్ క్లబ్ సేవలు ప్రశంసనీయం

### లయన్స్ జిల్లా గవర్నర్ డాక్టర్ మహేంద్రకుమార్‌రెడ్డి





కందుకూరు, మేజర్‌న్యూస్( నవంబర్ 25): మారుమూల గ్రామాల ప్రజలకు విస్తృతంగా లయన్స్ క్లబ్ సేవలు అందించడం ప్రశంసనీయమని లయన్స్ జిల్లా గవర్నర్ డాక్టర్ మహేంద్రకుమార్‌రెడ్డి కొనియాడారు. మంగళవారం మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో లయన్స్ క్లబ్ ఆమనుగల్లు, కందుకూరు,హైద్రాబాద్ బాలాజీ నగర్ సంయుక్త ఆధ్వర్యంలో పిడిజి లయన్స్ చెన్నకిషన్‌రెడ్డి ఆధ్వర్వర్యంలో గంగాపురం వెంకట రాజిరెడ్డి స్మార క ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా మహేంద్రకుమార్‌రెడ్డి మాట్లాడుతూ...లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గ్రామాలలో అసరమున్న చోట సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని యువత తమదృష్టికి తీసుకవస్తే శిభిరాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు.చెన్నకిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. తమతండ్రి వెంకటరాజిరెడ్డి జ్ఞాపకార్థకంగా కడ్తాల్, కందుకూరు మండల కేంద్రాలలో అంబలి వితరణ చేస్తున్నామన్నారు. శ్రీసత్యసాయిబాబ వంద సంవత్సరాల పురస్కరించుకుని అన్నదారం,దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించామని ఆయన పేర్కొన్నారు.లక్ష యాభై వేల విలువైన వైద్యసేవలు అందించామని తెలిపారు. 679 మంది ప్రజలు చికిత్సలు అందించామని,150 మంది పాఠశాల విద్యార్థులకు కంటి,దంత పరీక్షలు నిర్వహించి మందులు అందించినట్లు ఆయన పేర్కొన్నారు.కార్యక్రమంలోపిడీజీలు నటరాజన్, నరేందర్‌రెడ్డి,రాధకృష్ణ,వైఎం శ్రీధర్, జిల్లా ఫస్ట్ గవర్నర్ సురేష్, రెండవ శశికాంత్, జిల్లా క్యాబినెట్ సెక్రటరీ తాళ్ల అంజయ్య, ట్రెజరర్ రామ్‌రెడ్డి, చారీ,జనార్ధన్ రెడ్డి, లింగయ్య, మహేందర్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డి, జి.లక్ష్మీనర్సింహరెడ్డి, విఠల్‌రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు గుప్త, గోవర్ధన్‌రెడ్డి, గంప వెంకటేష్, శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, బాలకృష్ణ, ఎస్.వెంకటేష్ గౌడ్, పాషా,కృష్ణమూర్తి, రామ్‌రెడ్డి, వైద్యులు దామోదర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, చంద్రశేఖర్,కృష్ణ, శ్రీనివాస్‌రెడ్డి, హరీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆత్మగౌరవం పెంచడమే ప్రభుత్వ లక్ష్యం

- కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అద్యక్ష, కార్యదర్శులు పల్లాటి రవీందర్, కందకట్ల ఇంద్రారెడ్డి
- నోములలో మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ




మంచాల, మేజర్ న్యూస్ (నవంబర్ 25) : మహిళల ఆత్మగౌరవం పెంచడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆ పార్టీ గ్రామశాఖ అద్యక్ష, కార్యదర్శులు పల్లాటి రవీందర్, కందకట్ల ఇంద్రారెడ్డి అన్నారు. మండలంలోని నోముల గ్రామంలో మంగళవారం మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా కోట్ల రూపాయల నిధులు ఖర్చు చేస్తుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటిని సంపూర్ణంగా అమలు చేస్తూ ప్రజల ఆదరాభిమానాలు పొందుతుందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పంపిణీ చేసిన చీరలకంటే ప్రజా ప్రభుత్వంలో ఇందిరశక్తి పేరుతో పంపిణీ చేస్తున్న చీరలు నాణ్యతగా ఉన్నాయని మహిళలు హర్షం చేసినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ ప్రత్యేకాధికారి సుధా రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సుభద్రదేవి, మాజీ సర్పంచ్ వల్లూరి ముత్యమయ్య, మాజీ ఎంపీటీసీ పల్లాటి జయానందం, గ్రామ ఉపాధ్యక్షులు దూసరి శ్రీనివాస్ గౌడ్, నాయకులు వల్లూరి ఆంజనేయులు, పల్లాటి బాలయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పల్లాటి జంగయ్య, గంట కృష్ణ, వల్లూరి కవిత, పల్లాటి శారదమ్మ, నాయకులు పాశం వెంకటేష్ గౌడ్, కసరమోని జంగయ్య, కందకట్ల జైపాల్ రెడ్డి, యంపల్ల తిరుమల్ రెడ్డి, మోకిల్ల ఉపేందర్ రెడ్డి, ఎండీ రియాజ్, మంగళారం మహేష్, పల్లాటి రమేష్, కసరమోని రాజేష్ యాదవ్, వీవోఏలు సబితా, యశోద, గీత, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత : మాజీ సర్పంచ్ యెన్నం శ్రీధర్‌రెడ్డి



కేశంపేట, మేజర్‌న్యూస్ (నవంబర్ 25): రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తుందని కేశంపేట మాజీ సర్పంచ్ యెన్నం శ్రీధర్‌రెడ్డి అన్నారు. మహిళలకు ప్రభుత్వం అందజేసిన ఇందిరమ్మ చీరలను మంగళవారం ఆయన పంపిణీ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వ్యాపారాలకు వడ్డీ లేని రుణాలు, విద్యా, ఉద్యోగాలతో పాటు అన్ని రంగాల్లో అధిక ప్రాధాన్యత కల్పిస్తూ వారి అభ్యున్నతికి కృషి చేస్తుందని తెలిపారు. చీరలు అందుకున్న మహిళలు ప్రభుత్వానికి, ఎమ్మెల్యేకు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. అధేవిధంగా మండలంలోని అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు, అధికారులు మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి విద్యావతి, మహిళ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు జూలపల్లి అనసూయమ్మ, మహిళలు పాల్గొన్నారు.

# ఇంటింటికి ఇందిరమ్మ చీరల పంపిణీ

### – కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కె రాములు గౌడ్



కొందుర్గు, మేజర్‌న్యూస్(నవంబర్ 25): ఇంటింటికి ఇందిరమ్మ చీరలను పంపిణి చేయడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కందుకంల రాములు గౌడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో పాత వెలుగు కార్యాలయంలో, శివాలయం ముందర, దళితవాడలో మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాములు గౌడ్ మాట్లాడుతూ ముందుగా మహిళా సంఘంలో ఉన్న సభ్యురాళ్లందరికి ఇందిరమ్మ చీరలు ఇవ్వడం జరుగుతుందని, ఆ తరువాత తెల్ల రేషన్ కార్డు ఉండి, 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలను అందజేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటీసీ కావలి యాదయ్య, మాజీ సర్పంచ్ బండమీది పెంటయ్య, బి నరేందర్, జిబి కృష్ణ, బి మాణయ్య, బి యాదయ్య, గంట్ల మనోహర్, రాయికంటి రామస్వామి, చేవెళ్ల కృష్ణయ్య, తీగలపల్లి గోపాల్, సిర్ప మల్లయ్య, మంగలి అనిల్, ఎం మల్లేష్, కె దశరథ, కె ప్రవీణ్, కె సుధాకర్, కె మహేందర్, అశోక్, పంచాయితీ కార్యదర్శి సురేఖ, అనిత తదితరులు పాల్గొన్నారు.